ప్రజాశక్తి
అనంతపురం
బుధవారం
జనవరి-3
2018
పేజీలు: 12




బహిరంగసభలో మాట్లాడుతున్న సినీ నటుడు ఎల్‌బి శ్రీరాం, సభకు హాజరైన ప్రజలు

సమ సమాజ స్థాపనకు కళాసేవలు దోహదం

◆ బళ్లారి రాఘవ సేవలు మరువలేనివి ◆ ప్రారంభసభలో వక్తలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సమసమాజ స్థాపనకు కళా సేవలు దోహదం చేస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. కళా ప్రపూర్ణ, తెలుగు నాటక రంగ దిగ్గజం బళ్లారి రాఘవ సాంస్కృతిక ఉత్సవాలు జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రజా నాట్య మండలి 9వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకుని మూడు రోజుల పాటు నిర్వహించే బళ్లారి రాఘవ ప్రజా సాంస్కృతిక ఉత్సవాలను స్థానిక లళిత కళాపరిషత్తులో ప్రారంభ సభ నిర్వహించారు. ముందుగా బళ్లారి రాఘవ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజానాట్య మండలి కళాకారులు ప్రస్తుత సమాజ స్థితిగతుల ప్రతిభింపజేస్తూ గేయాలు ఆలపించారు. తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు తమ తమ గొంతుకను కలిపి సభను ఉత్తేజ పరిచారు. ప్రజానాట్య మండలి రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కళాకరులతో సభ వేదిక జనసంద్రంగా మారింది. కళా ప్రపూర్ణ బళ్లారి రాఘవ నామస్మరణలతో ప్రారంభ సభ మారుమోగిపోయింది. ఎంతో ఉత్సాహ భరితంగా తబలా, డప్పు కళాకారులు గేయ కళాకారులు ప్రతిభ చూపి నూతన ఉత్సాహాన్ని నింపారు. బళ్లారి రాఘవ సాంస్కృతి ఉత్సవాల ఆహ్వాన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య అధ్యక్షతన నిర్వహించిన సభకు బళ్లారి రాఘవ సాంస్కృతిక ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు, ఎల్‌కెపి. కార్యదర్శి నారాయణస్వామి, తెలుగుసాహిత్య అవార్డు గ్రహీత రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, ప్రముఖ కథా రచయిత శాంతినారాయణ, రాష్ట్ర మాతృభాషా సేవా పురస్కార గ్రహీత డాక్టర్ రమేష్ నారాయణ, మాజ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

వార్త 4లో

నిరసనల మధ్య 'జన్మభూమి'

◆ నగరంలో బయటపడిన గ్రూపు రాజకీయాలు ◆ నగర మేయర్ కంట తడి ◆ మారని నాయకుల తీరు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీలో గ్రూపు విబేధాలు బహిర్గతమవుతున్నాయి. అనంతపురం జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుంచి 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం నిరసనలు... నిలదీతల మధ్య సాగింది. స్త్రీ, సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత రామగిరి మండలం గంతిమర్రి పంచాయతీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. గృహ నిర్మాణశాఖ, సమాచార శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు జిల్లాలోని డి.హీరేహాళ్ మండలం ఓబుళాపురంలో పాల్గొన్నారు. సోమందేపల్లి మండలం నాగినాయన చెరువు గ్రామంలో క్వారీ పనులను ఆపాలని డిమాండ్ చేస్తూ అక్కడి గ్రామస్తులు జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించారు. కుందుర్పి మండలం ఎనుమలదొడ్డి గ్రామంలో తమ సమస్యలను పరిష్కరించాలంటూ గ్రామస్తులు అడ్డుకున్నారు. అధికారులను నిర్బందించారు. మిగతా ప్రాంతాల్లో సాధారణంగా జన్మభూమి కార్యక్రమం జరిగింది. అనంతపురం నగరంలో మేయరు స్వరూపకు చేదుఅనుభం ఎదురైంది. సమావేశ సమయంలో సరైన ప్రాధాన్యత ఇవ్వకపోగా, కూర్చునే కుర్చీని కూడా లాగేయడంతో ఆమె కంటతడి పెట్టింది.

అనంతపురం నగరంలోని 33వ డివిజన్‌లో జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమయంలో అక్కడకు వచ్చిన మేయరు స్వరూప కుర్చీలో కూర్చునే సమయంలో కొందరు లాగే ప్రయత్నం చేశారు. దీంతో ఆమె కిందపడబోయింది. దీన్ని గమనించిన కార్యకర్తలు ఆమెను కిందకు పడకుండా కాపాడారు. అలాగే 45వ డివిజన్‌లో పాల్గొనేందుకు

వార్త 4లో


కుందుర్పిలో సమస్యలపై అధికారులను నిర్బంధించిన గ్రామస్తులు

జీడిపల్లి నుంచి చెరువులకు నీరివ్వాలి

◆ 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ◆ పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి

ప్రజాశక్తి- కళ్యాణదుర్గం రూరల్

జీడిపల్లి రిజర్వాయర్ నుంచి దాదాపుగా 136 చెరువులకు నింపకపోతే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నాయకులను అనర్హులుగా గుర్తించాలని పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక కళ్యాణదుర్గం భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు తమ శక్తి సామర్థ్యాలను తక్కువ అంచనా వేసుకోకుండా పార్టీ కోసం రోజుకు రెండు గంటలు పని చేస్తే విజయం తథ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీకి కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పూర్తి సానుకూల వాతావరణం ఉందని, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. ఇందుకు కోసం ప్రత్యేక శిక్షణా తరగతులు త్వరలో నిర్వహిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలమైన కొద్ది జగన్ పార్టీకి నష్టమని, తెలుగుదేశం పార్టీకి అనుకూలమని చర్చ జరుగుతోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా 175 స్థానాలలో పోటీ చేస్తుందని, ఇందులో ఎలాంటి అనుమానం

వార్త 4లో


సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

జన్మభూమి- మాఊరులో ప్రజాప్రతినిధులు



అమరాపురంలో ఫిర్యాదులు తీసుకుంటున్న అధికారులు

ప్రజాశక్తి-మడకశిర రూరల్

5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మడకశిర మండల పరిధిలోని చందకచర్ల, గౌడనహళ్లి, మడకశిర మున్సిపాలిటీలోని 1వ వార్డు, మల్లానాయకనపల్లి, గ్రామంలో జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఈరన్నలు పాల్గొని ఐదవ విడుత జన్మభూమి కార్యక్రమంలో పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు, నూతన రేషన్ కార్డుల, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంచిపెట్టారు. అదేవిధంగా అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజలసమస్యలను పరిష్కరించి కొత్త అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొజ్జప్ప, మండల కన్వీనర్ రామాంజినేయులు, సర్పంచ్‌లు రాధమ్మ, అంజి, శివశంకర్, ఎంపిటిసి నరసింహప్ప, ప్రత్యేకాధికారి పెంచులయ్య, హంద్రీనీవా ప్రత్యేకాధికారి సుధాకర్, మడకశిర మున్సిపల్ ఛైర్మన్ సుబ్బరాయుడు పట్టణ కన్వీనర్ మనోహర్, తెలుగు యువత అధ్యక్షులు తిమ్మరాజు, పులుగూరు నారాయణ పాల్గొన్నారు.

అమరాపురంలో...

మండల పరిదిలోని తమడేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో సజవుగా జరిగింది. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 5వ విడత జన్మభూమి కార్యకమ్రం సర్పంచి కరియమ్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభావేదికకు గౌడనకుంట గామ్రానికి చెందిన రైతు గడతిప్పన్న రూ.లక్ష సహాయం అందించడం పట్ల పలువురు అభినందించారు. ముఖ్యఅతిథులుగా ప్రత్యేకాధికారి రామేశ్వరరావు, ఎంపిడిఒ రామారావు, మండల తహశీల్దార్ ఓబన్న, జడ్పీటీసీ రత్నమ్మ, నరసింహమూర్తి, ఆసుపత్రి అభివృద్ధి ఛైర్మన్ కృష్ణమూర్తి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి, ఎంపిటిసిలు హేమలత, శారదమ్మ పాల్గొన్నారు.

అగళిలో...

ప్రజల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీటీసీ శైలజారామకృష్ణ ప్రభుత్వ పథకాలను ఉద్దేశించి ప్రజలతో మంగళవారం పి. బ్యాడిగెర గ్రామంలో 5వ విడుత జన్మభూమి కార్యక్రమంలో ప్రసంగించారు. పి.బ్యాడిగెర గ్రామంలో సర్పంచి సావిత్రమ్మ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమంలో ప్రభుత్వ పథకాల గురించి మండల అధికారులు నివేదికలను ప్రజలకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సావిత్రమ్మ, లక్ష్మిదేవి, చలపతి, ఎంపిటిసి రామకృష్ణ, ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంఇఒ గోపాల్ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్, ఎస్ఐ రాంబాబు, వ్యవసాయాధికారి అమరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం టౌన్ లో...

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆర్. లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం 5వ జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా 1వ వార్డు కొట్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 8వ వార్డు ఝాన్సీ లక్ష్మిబాయి మున్సిపల్ ప్రాదమిక పాఠశాల శ్రీకంఠపురం, 20వ వార్డు శారద మున్సిపల్ ప్రాదమిక పాఠశాల నింకంపల్లి, 18వ వార్డు ఇందిర నగర్ కమ్యూనిటీ హాలులో వార్డు సభలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రజాసంక్షేమ పథకాలపై వివరించారు. అనంతరం ఐసిడియస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ప్రజల నుంచి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు మాలక్క, చంద్రకళ, సరోజ, సునీత, మున్సిపల్ కమి షనర్ భాగ్యలక్ష్మి, డిఇలు వన్నూరుస్వామి, సురేష్, రామప్రసాద్ రెడ్డి, టిపిఒ తులసిరామ్ పాలొన్నారు.



చంద్రన్న కానుకలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

రొద్దంలో..

మండలంలోని పెన్నానది పరివాహక ప్రాంతాల ప్రజలకు అనుగుణంగా నదిలో ఆరు సబ్‌సర్ఫేజ్ డ్యామ్స్ నిర్మిస్తామని పెనుకొండ ఎమ్మెల్యే బికె పార్థసారధి పేర్కొన్నారు. మంగళవారం రొద్దం మండల పరిదిలోని నల్లూరు, చోళేమరి గ్రామాల్లో జరిగిన జన్మభూమి, మాఊరు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనేక ఏళ్లుగా ఇంజినీర్ల అలసత్వం మూలంగా పెన్నానదిలో ఏర్పాటు చేయడానికి శతవిధాలా ప్రయత్నిస్తే ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవమూలంగా సాంకేతిక సమస్య అడ్డుతొలగిందన్నారు. పెనుకొండ, గొల్లపల్లి రిజర్వాయర్ నుండి నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల గ్రామాలకు తాగునీరు అందించేందుకు రూ.320 కోట్లు నిధులు అందించినట్లు తెలిపారు. గొల్లపల్లి డ్యామ్ వద్దగల కొండపైన ట్యాంకు ఏర్పాటు చేసి అక్కడినుండి సంబంధిత మండలాలకు తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేస్తామన్నారు. తురుకులాపట్నం పెద్దచెరువు, చోళేమర్రి చెరువులకు మొదటి విడతగా చెరువులు నింపుతున్నట్లు తెలిపారు. జన్మభూమిలో వచ్చిన అర్జీల మూలంగా పింఛన్లు, ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ రమామణి, తహశీల్దార్ నాగేంద్ర, ఎంపిడిఒ యాదేంద్ర, జడ్పీటీసీ చిన్నప్పయ్య, మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి, ఇఒఆర్‌డి నసీమా, సర్పంచి గోపాల్, అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ ఆర్.లక్ష్మి

గోరంట్ల రూరల్‌లో..

జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని గంగంపల్లి వానవోలు పంచాయతీల్లో నిర్వహించారు. ఇందులో ఎంపిపి విద్యాధరణి, జడ్పీటీసీ ఇందిరమ్మ, మండల అధికారులు పాల్గొన్నారు. ఎంపిపి మాట్లాడుతూ గంగంపల్లి గ్రామంలో ఉపాధి కూలీలకు జాబ్‌కార్డులు, రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. పింఛన్లు మంజూరైన వారి పేర్లు చదివి వినిపించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ మసూద్‌వలి, ఎంపిపి విద్యాధరణి, జడ్పీటీసీ ఇందిరమ్మ, నిమ్మల కిష్టప్ప తనయుడు నిమ్మల శిరీష్, డాక్టర్ బండిరాజా, విద్యుత్ ఎఇ బాలకృష్ణనాయక్, ఎపిఎం వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్‌లో..

మండలపరిధిలోని అమగొండపాళ్యం గ్రామంలో ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వీరపాండియన్ మంగళవారం జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. 70 సంవత్సరాల నుండి రోడ్డులేని గ్రామానికి రోడ్డు వేసి గ్రామస్తుల కల నెరవేర్చామని చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి భరత్, కదిరి ఆర్‌డిఒ, ఫారెస్ట్ అధికారి పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మన్ బెస్తచలపతి, కన్వీనర్ రామాంజి నేయులు, చెన్నకేశవులు, తహశీల్దార్ సత్యనారాయణరావు, ఎంపిడిఒ సుబహాన్, అమగుండపాళ్యం బాబు, చింతాదామోదర్, శ్రీరామిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, బొమ్మయ్య అక్తర్‌బాషా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి కానుకలు పంపిణీ

పరిగి: మండలంలో మంగళవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి కానుకలను తహశీల్దార్ సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు సంక్రాంతి పండుగలను సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలనే ఉద్దేశంతో చంద్రన్న సంక్రాంతి కానుకలను ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఈశ్వరప్ప, చెరువు సంఘం నాయకులు లక్ష్మినారాయణ, గోపీ తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

నగరంలో స్థానిక 22వ డివిజన్‌కు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ మద్దతురాలు వైసిపిలో చేరారు. మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త నదీంఅహ్మద్, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైవి శివారెడ్డి, నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, నాయకులు పసుపుల బాలకృష్ణారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. 22వ డివిజన్ బోయ వీధికి చెందిన లలితతో పాటు పలువురు కాలనీవాసులు చేరారు. కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం నగర అధ్యక్షులు కృష్ణవేణి, 38వ డివిజన్ కార్పొరేటర్ జానకి, 3వ డివిజన్ కార్పొరేటర్ గిరిజమ్మ, తదితరులు పాల్గొన్నారు.



వైసిపిలో చేరిన కార్యకర్తలు

'జన్మభూమి' అడ్డగింత

క్వారీ అనుమతులు రద్దు చేయాలని ధర్నా



బైఠాయించిన గ్రామస్తులు

ప్రజాశక్తి - సోమందేపల్లి

ఐదవ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమం మొదటిరోజే వివాదాలకు దారి తీసింది. సమస్యలు పట్టించు కోని పక్షంలో జన్మభూమితో తమకు సంబంధం లేదంటూ ఆగ్రహిస్తూ గ్రామస్తులు బహిష్కరించారు. వేలుపు కొండ వద్ద చేపడుతున్న వైపవర్ కంపెనీ క్వారీ పనులను రద్దు చేయాలని గత మూడు నెలలుగా అధికారులు, ప్రజాప్రతినిధుల వెంట తిరుగుతున్నప్పటికీ తమకు న్యాయం జరగడం లేదని ఆరోపిస్తూ జన్మభూమి గ్రామ సభ ఎదుట రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. గ్రామస్తులు హాజరుకాక పోవడంతో అధికారులు, టిడిపి నాయకులు ఖంగుతిన్నారు. చివరకు పోలీసులు అక్కడికి చేరుకుని ఎలాంటి ఘర్షణలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. ఆది నుంచి తాము ఎంతో వెలుపుకొండను ఆరాదీస్తున్నామని అటువంటి ప్రాంతంలో పేలుళ్ళ వల్ల తమ గ్రామాలు దెబ్బతింటాయని టిడిపి మాజీ సర్పంచి బీలానాయక్, వైసిపినాయకుడు అంజినాయక్ అధికారులు, నాయకులను నిలదీశారు. ఎమ్మెల్యేతో మాట్లాడి న్యాయం చేస్తామని చెప్పడంతో వారు శాంతించారు.

మరుగుదొడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-అమరాపురం

మండల పరిధిలోని దేవనగానపల్లి గ్రామంలో స్వచ్ఛభారత్‌లో భాగంగా మరుగుదొడ్లను ఆయన చేతుల మీదుగా ఎంపిడిఒ రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్వచ్ఛసేవలో భాగంగా ఇంటింటికి మరుగుదొడ్లను మంజూరు చేసిందన్నారు.కావున లబ్ధిదారులు త్వరితగతిన మరుగుదొడ్లను నిర్మించి ఓడిఎఫ్ గ్రామంగా ప్రకటించడానికి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

ప్రజాశక్తి-చిలమత్తూరు

గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని చాగలేరు, మొరుసలపల్లి గ్రామ ప్రజలు అధికారులకు తెలియజేశారు. మంగళవారం 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఈ రెండు పంచాయతీ కేంద్రాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమాన్ని నిర్వహించారు. చాగలేరు సర్పంచి అనూశ్రీ, సర్పంచి రామలక్ష్మమ్మ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి జన్మభూమి అధికారులతో పాటు మండల అధ్యక్షురాలు నౌజియాభాను, జడ్పీటీసీ లక్ష్మినారాయణరెడ్డి, టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంజినప్ప ముఖ్యులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యంగా తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు అధికారులు, ప్రజాప్రతినిదుల సమక్షంలో విషయాన్ని తెలియజేశారు. తాగునీటి సమస్యతోపాటు ప్రస్తుతం ఉన్న తాగునీటి వసతిలో ఫ్లోరైడ్ అధికంగా ఉన్నందున గ్రామస్థులు ఆ నీటిని తాగి రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ సుధాకర్‌నాయుడు వ్యవసాయాధికారి శ్రీలత, ఆర్‌ఐలు భాస్కర్‌రెడ్డి, మహ్మద్ బిలాల్, ఎఇఒ మల్లికార్జున, ఇఒఆర్‌డి నటరాజ్, ఐసిడిఎస్ ఎసిడిపిఒ శ్రీలత, అన్సార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను అడ్డుకున్న మహిళలు

ప్రజాశక్తి-పెనుకొండ రూరల్

మండల పరిధిలోని గుట్టూరు గ్రామంలో జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ వీరపాండియన్ కార్యక్రమం ముగించు కొని ఐసిడిఎస్ శాఖ ఏర్పాటు చేసిన గర్భిణుల సీమంతానికి హాజర య్యారు. కలెక్టర్, ఎమ్మెల్యే బికె పార్థసారధి చేతులమీదుగా పసుపు కుంకుమ, చీరలు అందించారు. కార్యక్రమం ముగించుకొని వెళుతున్న జిల్లా కలెక్టర్‌ను గుట్టూరు గ్రామ మహిళలు చుట్టుముట్టి అడ్డుకున్నారు. అనంతరం కలెక్టర్‌తో మహిళలు మాట్లాడుతూ మునిమడుగు గ్రామ సమీపం కొండవద్ద కంకర యథేచ్ఛగా తరలిస్తుండటంతో ఇబ్బం దులు పడుతున్నా మని చెప్పారు. స్పందించిన కలెక్టర్ వెంటనే మరో రహదారిలో వెళ్లేలా చూడాలని అధికారులకు సూచించారు.



కలెక్టర్‌ను ముట్టడించిన మహిళలు

గుండెపోటుతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-నల్లచెరువు

నల్లచెరువు పంచాయతీకి చెందిన వ్యక్తి గుండెపోటుతో మృతిచెందాడు. గ్రామానికి చెందిన హనుమంతు కుమారుడు లక్ష్మీపతి (26) మంగళవారం గుండెపోటుకు గురయ్యాడు. ఆసుపత్రికి తీసుకెళ్లే లోపే మృతిచెందాడు. మృతునికి భార్య, ఆరుసంవత్సరాల కుమారుడు ఉన్నారు. మృతుని భార్యకు చంద్రన్నబీమా కింద తక్షణ సాయంగా రూ.5వేలు అందజేసినట్లు ఎసి రవీంద్రబాబు తెలిపారు.

సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-ఎస్కేయూ

విశ్వవిద్యాలయంలోనివిద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మంగళవారం వర్సిటీ వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అధికారులు మొద్దునిద్ర వీడి ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలను పరిస్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం డిఎస్‌ఇకి నోటిఫికేషన్ వెలువడిందని, విద్యార్థులు చదువుకోవడానికి ఉపయోగపడే రీడింగ్ సెల్‌ను 24 గంటలు తెరిచి ఉంచాలని కోరారు. వర్శిటీలో అనేక సమస్యలు రాజ్యమేలుతున్నా పట్టించుకోకపోగా సమీక్షలతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. వర్శిటీలో సమస్యలను పక్కనపెట్టి జన్మభూమి కార్యక్రమాలకు హాజరుకావటం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థులను సమస్యలను పరిష్కరించలేనివారు ప్రజల సమస్యలను ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు భానుప్రకాష్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, రామక్రిష్ణ, జాన్సన్‌బాబు, సురేష్, భాషా, ఆంజినేయులు, రాజేంద్ర, రాజారెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకలు పంపిణీ

ప్రజాశక్తి - పామిడిరూరల్

పామిడి మున్సిపల్ చైర్మన్ గౌస్‌పీరా చంద్రన్న సంక్రాంతి కానుకలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌చౌదరి, కౌన్సిలర్ టీటీ రమణారావు, డిప్యూటీ తహసీల్దార్ బాలాజీరాజు, మున్సిపల్ కమిషనర్ నాసీర్‌హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి

ఫ్యాక్షన్ గ్రామాల పోలీసు అధికారులతో ఎస్పీ అశోక్‌కుమార్



సమావేశంలో పాల్గొన్న ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్, ఓఎస్‌డి ఐశ్వర్య రస్తోగి

ప్రజాశక్తి- అనంతపురం క్రైం

ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలలో తలెత్తే ఎలాంటి చిన్న సమస్యనైనా సకాలంలో గుర్తించి అలసత్వం లేకుండా పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఇతర ప్రభుత్వ విభాగాల సహకారం తీసుకుని సమస్యను ప్రారంభ దశలోనే పరిష్కరించాలన్నారు. మంగళవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్సు హాలులో జిల్లాలోని ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఫ్యాక్షన్ గ్రామాలపై ఆయా గ్రామ పోలీసు అధికారులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. గతంలో చోటు చేసుకున్న ఘటనలు నుంచీ తాజా పరిణామాలు వరకు గ్రామాల్లోని పరిస్థితులుపై ఎప్పటికప్పుడు సంబంధిత ఎస్ ఐ లు, ఆపై స్థాయి అధికారులకు సమాచారం చేరవేయాలన్నారు. తరుచూ గ్రామాల సందర్శన, పల్లె నిద్రలు చేపట్టడంతో పాటు గ్రామాల్లో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. నిత్యం అప్రమత్తంగా ఉంటూ గ్రామాలుపై నిఘా కొనసాగించాలన్నారు. ఈకార్యక్రమంలో ఓఎస్డీ ఐశ్వర్య రస్తోగి, ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల పోలీసు అధికారులు పాల్గొన్నారు.

కాలనీవాసుల ధర్నా

ప్రజాశక్తి-తాడిపత్రి

స్థానిక నందలపాడులోని దళిత కాలనీవాసులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో రెండు నెలలుగా అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ నీరు బయటకు వస్తోందన్నారు. మురుగునీరు నిల్వవుండటంతో దుర్వాసన వెదజల్లుతోందని, దోమలు వృద్ధి పలువురు రోగాల బారిన పడుతున్నారని వాపోయారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా వారు పట్టించుకోవటం లేదని విమర్శించారు. పూర్తిగా అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ నిండిపోవటంతో ఇళ్ల ముంగిట కాల్వను తలపించటంతో కాలనీవాసులు దుర్వాసను భరించలేక ఆందోళనకు దిగామని అన్నారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ అధికారులను సంఘటనా స్థలానికి పంపారు. రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు నీటిని తొలగించడంతో కాలనీవాసులు ధర్నాను విరమించారు.

మటన్, చికెన్ ధరలు తగ్గించాలి

ప్రజాశక్తి-తాడిపత్రి

పట్టణంలో మటన్, చికెన్, కాయగూరల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అధికారులు జోక్యం చేసుకుని ధరలను తగ్గించాలని స్థానిక గాంధీకట్టవద్ద సిపిఐ నాయకులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రంగయ్య మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా లేని విధంగా తాడిపత్రిలో చికెన్ కేజీ రూ.200, మటన్ రూ.440లకు విక్రయిస్తున్నారన్నారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో మాంసం దుకాణాదారులు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధరలకు తగ్గించాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి, ఉమాగౌడ్, వెంకటరామయుడు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందెం రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి- ముదిగుబ్బ

మండల పరిధిలోని పెద్దన్నవారిపల్లి సమీపంలో కోడిపందేలు నిర్వహిస్తున్న వారిని అరెస్టు చేసినట్లు పట్నం ఎస్ఐ గోపీయాదవ్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం దాడులు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా 11 మందిని అరెస్టు చేశామని చెప్పారు. 3 కోళ్లను, 7 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చెప్పారు. వీరిని బుధవారం కోర్టుకు హాజరుపర్చుతామని చెప్పారు.

ఆవులపై విషప్రయోగం

ప్రజాశక్తి - కూడేరు

మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో మంగళవారం సాయంత్రం రెండు ఆవులపై విషప్రయోగం జరిగింది. సాయంత్రం 5.30 గంటల సమయంలో పాలు ఇచ్చే ఆవులను గుర్తుతెలియని వ్యక్తులు విషం పెట్టి చంపినట్లు బాధిత రైతు వన్యాల ఎల్లప్ప వాపోయారు. ఈ మధ్యనే రెండు పాలు ఇచ్చే ఆవులను రూ. 70000 వేలు అప్పు చేసి కొనుగోలు చేశానని అన్నారు. బాధిత రైతును ఆదుకోవాలని రైతులు బి.రాము, మాణిక్యం, బి.వెంకటేవులు, ఎం.లింగన్న, సి. రామాంజనేయులు, బి.రాముడు, వి.నారాయణ కోరారు.




మృతిచెందిన ఆవులు

వాతావరణం

అనంతపురం	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	ఆది
గరిష్టం	44	42	44	42	42	35	39
కనిష్టం	37	30	38	33	36	30	31


కోడి గుడ్డు ధరలు



అనంతపురం	హిందూపురం	కదిరి
రూ.6.30	రూ.6.10	రూ.6.40

ధర్మవరం	కళ్యాణదుర్గం	పెనుకొండ
రూ.6.40	రూ.6.50	రూ.6.50

కోడి మాంసం ధరలు



రకం	హోల్‌సేల్	విత్ స్కిన్
బ్రాయిలర్	160.00	180.00

బులియన్ మార్కెట్



24 క్యారెట్లు : 2,900 (గ్రాము) : 29,000 (10గ్రా)
22 క్యారెట్లు : 2,840 (గ్రాము) : 28,400 (10గ్రా)
వెండి : 44.00 (గ్రాము) : 44,000

వైద్య సమాచారం

స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఉదయం 8.00 గంటల నుండి 12.30 గంటల వరకు ఓపీ చీటీలను రోగులకు అందజేస్తారు.

జనరల్ మెడిసన్: డాక్టర్ వీరభద్రయ్య, డాక్టర్ భీమసేనాచారి, యాసర్ అరాఫత్, వెంకట హరీష్.

చిన్నపిల్లల విభాగం: డాక్టర్ రాంకిషోర్, డాక్టర్ పి.రాము, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ హేమలత.

చర్మ వ్యాధుల విభాగం: డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ శ్రీనివాసులు, బలరామిరెడ్డి, డాక్టర్ శ్రీదేవి.

మానసిక వ్యాధుల విభాగం : డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శారద.

జనరల్ సర్జరీ విభాగం: డాక్టర్ శివశంకర్ నాయక్, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ రమణబాయి, డాక్టర్ రాజశేఖర్.

ఆర్థో విభాగం : డాక్టర్ సతీష్, డాక్టర్ శివశంకర్ మూర్తి, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ ఆనంద బాబునాయక్.

ఇఎన్‌టి విభాగం : డాక్టర్ నవీద్, డాక్టర్ రాజేష్‌కుమార్, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ రాఘవేంద్ర.

కంటి విభాగం : డాక్టర్ భానుమూర్తి, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ పద్మావతి, డాక్టర్ ప్రసాద్.

గైనిక్ విభాగం : డాక్టర్ పద్మజ, డాక్టర్ మల్లికార్జున, డాక్టర్ సుచిత్ర, డాక్టర్ నిస్సార్ బేగం, డాక్టర్ ప్రసన్న భారతి.

దంత విభాగం : డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ జగన్‌మోహన్

శ్వాసకోశ విభాగం: డాక్టర్ అశోక్‌కుమార్, డాక్టర్ సౌజన్యలక్ష్మి.

రైతు బజారులో కూరగాయల ధరలు

(కిలో.. రూ..లలో) (నిన్నటి ధరలు)

టమోట	05	మునగ(కట్ట)	20
వంకాయ	25	ఆకుకూరలు (కట్ట)	05
బెండ	30	కంద	35
పచ్చిమిర్చి	25	బీట్రూట్	45
కాకర	45	కీరదోస	20
బీర	30	బీన్స్	40
కాలీఫ్లవర్	35	కాప్సికం	45
క్యాబేజీ	35	చింత	95
క్యారెట్	50	గుమ్మడి	24
దొండ	32	బూదిదగుమ్మడి	20
బంగాళాదుంప	25	ఉసిరి	30
ఉల్లి	45	గోంగూర (కట్ట)	6
గోరుచిక్కుళ్లు	20	చిలగడదుంప	18
దోస	25		
పెద్దసోర	20	నిమ్మ (నూటికి)	70
అరటి	8	బొప్పాయి	20
చిక్కుళ్లు	25	కొత్తిమీర	15
		పుదీనా	18
అల్లం	65	మామిడి	
వెల్లుల్లి	50		



అనంతపురం

శాంతి : జవాన్, **సుధ** : మళ్లీరావా
గంగ : కుటుంబకథాచిత్రం, **గాయిత్రి :** సీత
గౌరి : సప్తగిరి ఎల్‌ఎల్‌బి, **గౌతమి** : ఉందా.. లేదా..
త్రివేణి : టెన్, **తరంగిణి** : జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్ **తేజస్వీని** : ప్రేమపందెం, **నీలిమ** : గరుడవేగ,
ఎస్‌వి సినీమాక్స్ : ఆక్సిజన్

ధర్మవరం

రంగా సినీ సెంట్రల్ : హలో, ఎమ్‌సిఎ, టైగర్, జవాన్
లక్ష్మినారాయణ : సప్తగిరి ఎల్‌ఎల్‌బి
విజయలక్ష్మి: ఖాకీ , **లక్ష్మీచక్రవర్తి** : ఇంద్రసేన
వరలక్ష్మి : రంగీలా **సిద్ధార్థ :** జూలియట్ లవర్‌ఆఫ్ ఇడియట్

ముదిగుబ్బ

శివ : హలో, ఎంసిఎ

మొదటి పేజీ తరువాయి

జీడిపల్లి నుంచి చెరువులకు నీరివ్వాలి

లేదన్నారు. జన్మభూమి ఈ రోజు మొదలవుతున్నందున కార్యకర్తలు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులను నిలదీయాలని పిలుపునిచ్చారు. పాదయాత్ర ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పనులు జరిగేలా చేస్తానన్నారు. చివరి చెరువుకు నీరు వచ్చే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదన్నారు. నియోజకవర్గంలో 1100 ఎకరాల భూమి సిద్ధంగా ఉందని, అందులో పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బాలానరేంద్రబాబు, ఐ.సుధీర్, అశోక్, బాలశీన, జోసెఫ్‌కిషోర్, రాంభూపాల్‌రెడ్డి, కృష్ణమూర్తి, వీరేష్, హబీబ్, మండల పార్టీ కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిరసనల మధ్య 'జన్మభూమి'

వెళ్లిన మేయర్‌కు ముందు వరుసలో అప్పటికే ఓ గ్రూపునకు చెందిన కార్పొరేటర్లు కుర్చీలు ఆక్రమించుకుని కూర్చున్నారు. దీంతో మేయరుకు కుర్చీనే లేకుండాపోయింది. తప్పని పరిస్థితిలో వెనుక వరుసలో కూర్చుండాల్సి వచ్చింది. ఎమ్మెల్యే రాకతో ముందు వరుసలో కుర్చీని ఖాళీ చేయించి మేయర్‌ను కూర్చొబెట్టారు. ఒకటో డివిజన్‌లో జెసి గ్రూపునకు చెందిన కార్పొరేటర్లు వేదికపై కాకుండా జనం మధ్యలో కూర్చొని నిరసన తెలిపారు. ఈ వరుస సంఘటనలతో కలత చెందిన మేయర్ స్వరూప జన్మభూమి ముగించుకుని వెళ్తున్న సమయంలో ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరిని కారు వద్ద నిలదీశారు. అడ్డమైన వారిని వేదికలెక్కించి మహిళా మేయర్ అని కూడా చూడకుండా ప్రోటోకాల్ పాటించకుండా అవమానాలకు గురిచేస్తున్నారని వాపోయారు. ఎమ్మెల్యే వద్ద కన్నీటి పర్యంతమయ్యారు. తనను గౌరవించనప్పుడు జన్మభూమి కార్యక్రమానికి రానని చెప్పారు. 33వ డివిజన్‌లో కూర్చొని లాగివేయటం, తృటిలో కిందకు పడబోయి నిలదొక్కుకునే ఘటన నగరంలో పెద్ద దుమారం రేపింది. టిడిపిలో పెద్దఎత్తున వర్గ విభేదాలు పొడచూడటంతో అధికార పార్టీ నాయకుల మధ్య విభేదాలు విజయవాడకు చేరాయి.

'జన్మభూమి'లో పాల్గొన్న మంత్రి సునీత

ప్రజాశక్తి- చెన్నేకొత్తపల్లి

చెన్నేకొత్తపల్లి బసినే పల్లి గ్రామంలో 5వ విడత జన్మభూమి –మాఊరు కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత పాల్గొన్నారు. మొదటగా బసినేపల్లి గ్రామంలో బిసి కాలనీలో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డుకు మంత్రి పరిటాల సునీత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం రుణమాఫీ కింద 503 మందికి రూ.1కోటి 59 లక్షలు మంజూరైందని తెలిపారు. రుణమాఫీ అర్హత పత్రాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇన్‌పుట్ సబ్సిడీ కింద 412 మందికి రూ.91 లక్షలు అందజేశామని అన్నారు. వంద శాతం రాయితీపై 106 మంది రైతులకు 10 టన్నుల జిప్సం పంపిణీ చేశారు. నాగసముద్రం గ్రామానికి చెందిన ఇద్దరు రైతులకు రైతు రథం పథకం కింద ట్రాక్టర్లు పంపిణీ చేశారు. పసుపు కుంకుమ కింద 34 మహిళా సంఘాలకు విడుదలైన 9.24 లక్షలు పంపిణీ చేశారు. వడ్డీ మాఫీ కింద రూ.9.60 లక్షలు పంపిణీ చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కార్పొరేషన్ల ద్వారా 50 శాతం సబ్సిడీతో రూ.11 లక్షలను 20 మంది లబ్దిదారులకు అందజేశామని అన్నారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రైతు, డ్వాక్రా రుణమాఫీలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాలపై అంగన్‌వాడీలతో ఆరా తీశారు. నూతన సంవత్సరంసందర్భంగా పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఒ రామాంజినేయులు, జడ్పీటీసీ వెంకటరామిరెడ్డి, పశు సంవర్ధకశాఖ జెడి పరమేశ్వరరావు, మండల స్పెషలాఫీసర్ సతీష్, నియోజకవర్గం స్పెషలాఫీసర్ వెంకటేశ్వర్లు, ఎంపిపి అమరేంద్ర, మండల కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చందమూరి విజయ్, నాయకులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ఐఎంఎ ర్యాలీ

ప్రజాశక్తి- అనంతపురంటౌన్

వైద్య శాఖకు సంబంధంలేని వారిని సభ్యులుగా చేస్తూ జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసి)ని ఏర్పాటు చేసిందని, వారికి అనుగుణంగా పార్లమెంటులో బిల్లు పెట్టి ఆమోద ముద్ర వేసుకోవడానికి ప్రయత్నిస్తోందని, దీన్ని వీడాలని జాతీయ వైద్య మండలి (ఐఎంఎ) నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఐఎంఎ ఆధ్వర్యంలో ఐఎంఎ హాలును నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఎన్ఎంసి బిల్లుకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఎంఎ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలోని వైద్యులతో ఎన్నిక కాబడిన భారత వైద్య మండలి(ఎంసిఐ)ను నీరుగారుస్తున్నారని అన్నారు. ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుని వైద్య వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నారని వాపోయారు. స్టాండింగ్ కమిటీ ఆన్ హెల్త్ సిఫార్సుచేసిన ఎన్ఎంసి బిల్లులోని తప్పిదాలను గుర్తించి సవరించాలని కోరినా కేంద్రానికి పట్టలేదన్నారు. ఎన్ఎంసిలో వైద్య విద్యా రంగంలోని వారికి మాత్రమే చోటుకల్పిస్తే నాణ్యమైన వైద్యసేవలు అందించే దిశగా నిర్ణయాలు ఉంటాయన్నారు. సాంకేతిక రంగాన్ని పునికిపుచ్చుకుని సిమ్యులేషన్ ల్యాబ్‌లు, సాంకేతిక సాధనాలపై శిక్షణ ఇవ్వాలన్నారు. ఎన్ఎంసి ప్రకారం భవనాలు, పరికరాలు తదితరాలు మినహా వైద్య విద్యను ఇన్‌స్పెక్షన్ చేసేందుకు వీలుండదన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అచ్యుత్ ప్రసాద్, ట్రెజరర్ డాక్టర్ భానుమూర్తి, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి- ధర్మవరం రూరల్

ట్రాక్టరు ట్రాలీ కింద పడి ఓ మహిళ మృతి చెందిన సంఘటన ధర్మవరంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ధర్మవరం మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన సాకే.సావిత్రమ్మ (38) వ్యవసాయ పనుల కోసం రైతు వెంకటరాముడు పొలంలోకి కూలి పనులకు వెళ్లింది. సావిత్రమ్మ మధ్యాహ్నం తిరిగి ట్రాక్టర్‌లో వస్తుండగా వసంతపురం రైల్వే గేటువద్ద స్పీడ్ బ్రేకర్‌ను దాటే క్రమంలో ఇంజన్‌లో కూర్చున్న ఆమె ట్రాక్టర్ కుదుపులకు అదుపుతప్పి ట్రాలీ కిందపడిపోయింది. ఆమె తలపై ట్రాక్టర్ వెళ్లిపోవడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి భర్త వెంకటప్ప ఏడేళ్ల క్రితం మృతి చెందాడు. మృతురాలికి ముగ్గురు కుమారులున్నారు. ఉన్నఫలంగా మృతి చెందడంతో ఆమె కుమారులు అనాథలయ్యారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమ సమాజ స్థాపనకు కళాసేవలు దోహదం

గేయానంద్, కవి కంబదూరు షేక్ నబీరసూల్, ఎల్‌కెపి సహాయ కార్యదర్శి రాము, ఆహ్వాన సంఘం గౌరవ అతిథి జాగర్లపూడి శ్యాం సుందర్ శాస్త్రి, ఆధరణ సంస్థ షచైర్మెన్ నల్లపాటి రామకృష్ణ, కేంద్ర సాహిత్య అకాడమి యువ పురస్కార గ్రహీత అప్పిరెడ్డి హరినాధ రెడ్డి, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌జిఎం.బాషా, రాష్ట్ర కార్యదర్శి పులిమామిడి యాదగిరి, కార్యదర్శి కోటి. ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రానాయక్, సముదాయ్ కర్నాటక ప్రధాన కార్యదర్శి దేవేంద్ర గౌడ్, ప్రజానాట్య మండలి మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.జగ్గరాజు, హాజరయ్యారు.

బహిరంగ సభలో సినీ నటులు ఎల్‌బి.శ్రీరాం, మాదాల రవి

ప్రజలను మేలుకొలిపి జాగృతి చేయడంలో ప్రజానాట్యమండలి పాత్ర చాలా కీలకమని సినీ నటులు ఎల్‌బి.శ్రీరాం పేర్కొన్నారు. బళ్లారి రాఘవ ప్రజా సాంస్కృతిక ఉత్సవాల పేరుతో ప్రజానాట్యమండలి తొమ్మిదవ రాష్ట్ర మహాసభలు అనంతపురం నగరంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆర్ట్స్ కళాశాల మైదానంలో బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాషా అధ్యక్షతన జరిగిన ఈ సభకు సినీ నటులు ఎల్‌బి.శ్రీరాం, మాదాల రవిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

భారీ ప్రదర్శన...

బళ్లారి రాఘవ ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో నగరంలో ర్యాలీ నిర్వహించారు. గీతా మందిరం మీదుగా సప్తగిరి సర్కిల్, టవర్‌క్లాక్ మీదుగా ఆర్ట్స్ కళాశాల వరకు సాగింది. ఈ సందర్భంగా కళాకారులు డప్పులు కొడుతూ, చెక్కభజనలు, కోలాటాలు చేస్తూ సాగిన తీరు అందరినీ ఆకట్టుకుంది.

కట్టిపడేసిన కళా ప్రదర్శనలు...

ఆర్ట్స్ కళాశాల మైదానంలో సాయంత్రం సాగిన కళా ప్రదర్శనలు అలోచింపజేసే విధంగా సాగాయి. 'సైరా బళ్లారి' అంటూ బళ్లారి రాఘవ ఖ్యాతిని కీర్తిస్తూ రూపొందించిన పాటకు ఉభయగోదావరి జిల్లాల కళాకారులు నృత్యం చేశారు. ఆ తరువాత 'చమట చుక్క ' పాటకు పశ్చియ కృష్ణ కళాకారులు శ్రమ జీవుల కష్టాన్ని తెలియజేసే పాటకు చేసిన నృత్యం ఆకట్టుకుంది. 'వేమన... మన వేమన' అంటూ విశాఖ కళాకారులు నృత్యరూపకం అందరినీ ఆలోచింపజేసేదిగా కొనసాగింది. ఆ తరువాత శ్రీకాకుళం కళాకారుల తప్పెటగుళ్లు, పశ్చిమ కృష్ణ కళాకారుల 'ఓభార్య, ఓభర్త, ఇంకో అది' నెల్లూరు కళాకారుల గోగ్రహణం ప్రేక్షకులను ఆకర్షించాయి.

భారత రాజ్యాంగానికి, షరియత్‌కు ట్రిబుల్ తలాఖ్ బిల్లు విరుద్ధం

జమాఅత్ ఇస్లామీ హింద్ నగర అధ్యక్షులు రఫీ

ప్రజాశక్తి- అనంతపురం సిటీ

ట్రిబుల్ తలాఖ్ బిల్లు రాజ్యాంగానికి విరుద్ధమని, ఆర్టికల్ 25కు వ్యతిరేకమని జమాఅతే ఇస్లామీ హింద్ నగర అధ్యక్షులు ఎం.రఫీ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ట్రిబుల్ తలాఖ్ తీర్పుకు వ్యతిరేకంగా ఉందని తెలియజేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు ప్రకారం ఒకేసారి మూడు మార్లు తలాఖ్ చెప్పిన వ్యక్తికి మూడేళ్ల జైలు శిక్ష, జరిమాన విధించబడుతుందని అన్నారు. అయితే సుప్రీంకోర్టు ట్రిబుల్ తలాఖ్ చెల్లదన్నప్పుడు, వివాహబంధం రద్దు కానప్పుడు, శిక్ష ఇవ్వడమనేది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ బిల్లులో దఫా 5ప్రకారం ముమ్మారు తలాఖ్ ఇచ్చిన వ్యక్తి భార్య పిల్లల పోషణకు బాధ్యుడు, అయితే జైల్లో ఉన్న వ్యక్తి పోషణబాధ్యతను ఏవిధంగా నిర్వర్తించగలడని చెప్పారు. ఇంకా జైలుశిక్ష అనుభవించిన తర్వాత వారి వివాహబంధం సజావుగా ఎలా సాగుతుందని ప్రశ్నించారు. ఈ బిల్లు షరియత్ ప్రకారం ఉందని చెబుతున్న ప్రభుత్వం, ఈబిల్లును తయారు చేసేటప్పుడు ముస్లిం మేధావులను, విద్యాంసులను, ధార్మిక పండితులనుగాని సంప్రదించలేదన్నారు. అనాలోచితంగా బిల్లు ప్రవేశపెట్టిందన్నారు. రాజ్యాంగ నిపుణుల అభిప్రాయాల ప్రకారం ఆర్టికల్ 14, 15, 25కు కూడా ఈ బిల్లు వ్యతిరేకమన్నారు. ప్రభుత్వం షరియత్‌లో జోక్యం చేసుకోకుండా ఉండాలని ఈ బిల్లును ముందుకు తీసుకెళ్లకుండా వాపసు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొన్ని ప్రతిపక్ష పార్టీలు ఈబిల్లుకు లోక్ సభలోమద్దతు ఇవ్వడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. రాజ్యసభలో రేపు ప్రవేశపెట్టనున్న ఈ బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించాలని కోరారు.

అతిగా మద్యం తాగి యువకుడు మృతి

ప్రజాశక్తి- గుంతకల్లు

అతిగా మద్యం తాగడంతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన గుంతకల్లు పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. అనంతపురం నగరానికి చెందిన దివాకర్‌రెడ్డి (26) బళ్లారిలో భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఆదివారం నూతన సంవత్సర వేడుకలను స్నేహితులతో గడిపేందుకు గుంతకల్లుకు వచ్చాడు. రెండు రోజులుగా స్నేహితులతో కలిసి అతిగా మద్యం తాగాడు. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు బస్టాండు సమీపంలో మద్యం దుకాణంలో మద్యం తాగాడు. సోమవారం రాత్రి పోలీసులు యువకుడిని మందలించారు. అతిగా మద్యం తాగడంతో అస్వస్థకు గురైన దివాకర్‌రెడ్డి మంగళవారం ఉదయం ఆర్టీసీ బస్టాండు సమీపంలో మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా యువర్స్ ఫౌండేషన్ 3వ వార్షికోత్సవం

ప్రజాశక్తి- ధర్మవరం టౌన్

సమాజంలో సేవా కార్యక్రమాలు చేయాలన్న దృఢ సంకల్పంతో ప్రారంభించిన యువర్స్ ఫౌండేషన్ మూడేళ్లలో చేసిన సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని వక్తలు కొనియాడారు. సోమవారం ధర్మవరం పట్టణంలోని ఆర్యవైశ్య కొత్త సత్రంలో యువర్స్ ఫౌండేషన్ 3వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమం నూతన అధ్యక్షులు బండ్లపల్లి రంగనాథం అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎస్‌కెయు విసి కె.రాజగోపాల్, ఉన్నత శ్రేణి వ్యాఖ్యాత జాగర్లపూడి శ్యాంసుందర శాస్త్రిలు హాజరయ్యారు. ముందుగా కేక్ కట్ చేసి గడచిన మూడేళ్లలో చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఐఎల్ కంటి ఆపరేషన్ల ద్వారా 450 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించామని, 48 మంది నుంచి నేత్రదానాలు సేకరించి, వాటిని ఐబ్యాంకుకు పంపించి మరొకరికి కంటి చూపు అందే విధంగా కృషి చేశామన్నారు. అలాగే రోటరీ క్లబ్ (నారేవారెన్ ఆస్ట్రేలియా) వారి సౌజన్యంతో 150 మంది అనాథపిల్లలకు దంత పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన 1400 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం, విద్యా సామాగ్రి అందజేశారు. పట్టణంలో రెండు అంతర్జాతీయ స్థాయి, 4వ రాష్ట్ర స్థాయి చదరంగ పోటీలను యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని నూతన అధ్యక్షులు బండ్లపల్లి రంగనాథం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి శీలా నాగేంద్ర, కోశాధికారి వాసుదేవుడు, ఉపాధ్యక్షులు చాంద్‌బాషా, ఉప కార్యదర్శి రంగం ఆదినారాయణ, పిఆర్‌జి కోటేశ్వరరావు, వ్యవస్థాపక అధ్యక్షులు పోలా ప్రభాకర్, సభ్యులు డాక్టర్ సుబ్బారావు, మాజీ అధ్యక్షులు వైకె. శ్రీనివాసులు, ఎల్‌ఐసి శ్రీనివాస్‌రెడ్డి, కోళ్లమొరం చంద్రశేఖర్‌రెడ్డి, సురేష్, ఖలీల్ రెహమాన్, సురేష్, బుగ్గా నాగరాజు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న కార్యవర్గం

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి

ప్రజాశక్తి- కంబదూరు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని నూతిమడుగు పంచాయతీలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఇన్‌పుట్ సబ్సిడీ, రుణమాఫీ కాని వారికి త్వరలో సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. తిప్పేపల్లి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరుపున ప్రతి రైతుకు ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో విద్యుత్ మోటార్లను అందిస్తోందన్నారు. ఇందులో భాగంగా రైతులకు మోటార్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామ్మోహన్‌చౌదరి, ఎంపిపి గోవిందచౌదరి, మాజీ ఎంపిపి లక్ష్మీనారాయణ, టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి దండా వెంకటేశులు, అధికారులు తహశీల్దార్ రఫిక్‌అహమ్మద్, ఎంపిడిఒ శివారెడ్డి, సిడిపిఒ శాంత లక్ష్మి, ట్రాన్స్‌కో ఎఇ గురుమూర్తి, మండల కన్వీనర్ శివన్న, మాజీ మండల కన్వీనర్ జికె.నరసింహులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి- డీ.హీరేహాళ్

రాష్ట్రంలోని పేదరికాన్ని నిర్మూలించడానికే ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోందని మంత్రి కాలవ శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామంలో మంగళవారం జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదరికంలో ఉన్న ప్రతి ఒక్కరి సమస్యలపై పరిష్కారం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. గ్రామంలోని సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ఈ జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ జన్మభూమి కార్యక్రమానికి గ్రామంలో ఉన్న సమస్యలపై ముందుకొచ్చి అర్జీలు ఇచ్చి వారి సమస్యలు పరిష్కరించాలని ఆయన తెలిపారు. అధికారులు సమస్యల పట్ల బాధ్యతగా వ్యవహరించి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి, గ్రామంలో సిసిరోడ్ల నిర్మాణానికి నిధులను కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యం వల్ల పంటలు నష్టపోతున్న రైతులకు వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోతున్న రైతులకు పరిశ్రమ నుండి పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అర్హులైన వారికి పింఛన్లు, రేషన్‌కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ పూలనాగరాజు, హౌసింగ్ పిడి సెల్వరాజ్, ఆర్డీఓ రామకృష్ణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి పరంధామయ్య, తహశీల్దార్ ఖతిజున్‌కుబ్రా, ఎంపిడిఓ శివయ్య, ఎఐ నిర్మల్‌కుమార్,డీఎస్పీ వెంకటరమణ, ఆయా శాఖల అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కాలవ

'జన్మభూమి'లో నిరసనలు... నిలదీతలు..



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ జ్యోతి

కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల పరిధిలో జరిగిన జన్మభూమి-మనఊరు కార్యక్రమాలు నిరసన.. నిలదీతల మధ్య సాగింది. పలు మండలాల్లో సాదాసీదాగా జరగగ్గా, కొన్ని మండలాల్లో తమ సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు అధికారులను నిలదీశారు.

ప్రజాశక్తి- రాయదుర్గం

రాయదుర్గం పట్టణంలో మంగళవారం ఐదో విడత జన్మభూమి వార్డు సభలు మొదలయ్యాయి. 1,2, 30, 31వ ఎన్నికల వార్డులలో వార్డు సభ్యులు రామలక్ష్మమ్మ, ఆరూడప్ప, నాగమణి, గంగమ్మ అధ్యక్షతన వార్డు సభలు జరిగాయి. ఈ సభలలో మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, కమీషనర్ ఎం.కృష్ణ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులచే జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని సభలో వినిపించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడారు. ఆయా వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులను, మంజూరైన సంక్షేమ పథకాలను కమిషనర్ వివరించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖల పురోగతి గురించి సభల్లో ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటేశులు, మాజీ వైస్ చైర్మన్ మహబూబ్‌బాషా, వార్డు సభ్యులు సంపత్‌కుమారి, పురుషోత్తం, వై.వెంకటేశులు, భారతి, ప్రశాంతి, కృష్ణవేణి, మున్సిపల్ ఇంజనీర్ సురేష్, డిప్యూటీ తహశీల్దార్ బాలకిషన్, మెప్మా టిపిఒ నారాయణరెడ్డి, జెఇఒ అక్కులప్ప, టిడిపి పట్టణాధ్యక్షుడు నాగరాజు, పార్టీ నాయకులు తిప్పేస్వామి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ రూరల్‌లో...

మండల పరిధిలోని వెలికొండ గ్రామంలో మొదటి రోజు ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు స్థానిక సిద్దేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపిడిఓ శివకుమార్ మహాతెలుగుతల్లికి మల్లెపూ దండ పాటతో ప్రారంభించి, తరువాత గ్రామసభలో ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు, ఆర్ఐ లింగేష్, హౌసింగ్ ఎఇ శివారెడ్డి, వ్యవసాయ శాఖ ఎఒ శ్యాంసుందర్‌రెడ్డి, గ్రామ సర్పంచు రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉన్నం

బూదగవ్వి గ్రామ సభలో సమస్యల వెల్లువ...

బూదగవ్వి గ్రామంలో జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు తమ సమస్యలపై అధికారులను నిలదీశారు. ప్రత్యేక అధికారిణి హిమశైల, తహశీల్దార్ అనిల్‌కుమార్‌కు గ్రామ సమస్యలను వివరించారు. చాలా ఏళ్లుగా నిరుపేదల ఇంటి స్థలాల సమస్య పెండింగ్‌లో ఉన్నాయన్నారు. 212 మంది లబ్దిదారులను గుర్తించడం జరిగిందని, ఉన్నతాధికారుల ఆదేశాల అనుసారం త్వరలోనే ఇళ్ల పట్టాల పంపిణీ జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ గ్రామ సభల్లో సర్పంచు సంధ్య, ఎంపిటిసి వన్నూరప్ప, అన్ని శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో కలిసి గ్రామసభలో నిలదీత

తన కుటుంబ సభ్యులు 20 మంది ఉన్నా ఇప్పటికీ ఏ ఒక్క ప్రభుత్వ పథకం అందలేదని బూదిగవ్వి గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో రమేషప్ప తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి అధికారులను, నాయకులు నిలదీశారు. అదే గ్రామానికి చెందిన రమేషప్ప, భార్య వీరికి 12 మంది పిల్లలు కాగా, ఇందులో నలుగురు కొడుకులకు పెళ్లిళ్లు చేశాడు. అప్పుడు కుమారులు, కోడళ్లు, కుమార్తెలతో పాటు సుమారు 21 మంది ఒకే ఇంట్లోనే కుటుంబ సభ్యులు ఉన్నారు. వీరంతా కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. అయితే ఇప్పటి వరకు ప్రభుత్వం అందిస్తున్న ఏ ఒక్క పథకం కూడా తమకు ఎందుకు అందజేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాల లబ్ధికి తాము అర్హులు కాదా, ఎందుకు తమపై ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. అదే విధంగా మరికొంతమంది రైతులు డిస్ట్రిబ్యూటరీల పనులు పూర్తీ చేసి వ్యవసాయానికి నీటిని అందించాలని కోరారు. గ్రామంలో తాగునీటి సమస్య కూడా తీవ్రంగా ఉందని ఆ శాఖ అధికారులను ప్రజలు నిలదీశారు. ఆయా సమస్యలపై స్పందించిన త్వరలోనే పరిష్కరించే విధంగా చూస్తామని అధికారులు, నాయకులు తెలియజేశారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

ప్రజాశక్తి- బెళుగుప్ప

టిడిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రతి ఏడాది జన్మభూమి కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు వారి వద్దకు అధికారులు, నాయకులు వచ్చే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపడుతున్నారని టిడిపి రాష్ట్ర నాయకులు మాదినేని ఉమామహేశ్వరనాయుడు పేర్కొన్నారు. మండల పరిధిలోని జీడిపల్లి, రామసాగరం గ్రామాలలో మంగళవారం ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయనతో పాటు ఎంపిడిఓ సుధామణి, తహశీల్దార్ వెంకటాచలపతి, ఆర్ఐ జగన్నాథ్, టిడిపి మండల కన్వీనర్ ప్రసాద్, పెద్దతిప్పయ్య, మల్లికార్జున, మురళీ, రాధాకృష్ణ, జీడిపల్లి సర్పంచు వెంకటనాయుడులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ఉమామహేశ్వరనాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు, రైతుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



జన్మభూమిని అడ్డుకుంటున్న గ్రామస్తులు

కుందుర్పిలో అడ్డుకున్న వైసిపి నాయకులు

మండల పరిధిలోని ఎనుములదొడ్డి గ్రామంలో మంగళవారం నిర్వహించగా ఆ పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు జన్మభూమి కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. స్థానిక ఆర్డీటీ పాఠశాలలో ఇన్‌చార్జీ ఎంపిడిఓ ఆరాధ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, పంచాయతీల్లోని ప్రజల సమస్యలు పరిష్కరించలేదని ఒక్కసారిగా వైఎస్సార్‌సీపీ నాయకులు ఆగ్రహానికి గురయ్యారు. జన్మభూమి కార్యక్రమం జరుగుతున్న ఆర్డీటీ పాఠశాల గేటును మూసివేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించకూడదని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కేవలం పచ్చచొక్కాల వారికే అందజేస్తున్నారని, అర్హులైన నిరుపేదలకు అందించడం లేదన్నారు. కేవలం అధికార పార్టీ నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పిన వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు అందించడం ఏమిటని నిలదీశారు. అనంతరం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని, వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేషన్, జడ్పీటీసీ మల్లికార్జున, ఎంపిపి దీనమ్మ, వైస్ ఎంపిపి రవి, సర్పంచు లక్ష్మీదేవమ్మ, ఎంపిటిసి బసవరాజు, ఆయాశాఖల అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుమ్మఘట్టలో...

మండలంలోని మారెంపల్లి, నేత్రపల్లి గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ఎంపిడిఓ మునయ్య, తహశీల్దార్ అఫ్జల్‌ఖాన్ రెండు బృందాలుగా ఏర్పడి ఆయా గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా ఎన్‌టిఆర్ భరోసా ఇల్లు, తాగునీటి సమస్యలతో పాటు పాఠశాలల్లో వంట గదుల నిర్మాణాలు, పింఛన్లు, రేషన్‌కార్డులపై పలు ఫిర్యాదులు అందినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి, ఎంఇఒ దేవవరం, హౌసింగ్ ఎఇ గోవర్ధనరెడ్డి, ఆర్ఐ విజయ్‌కుమార్, విఆర్ఓ చంద్ర, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ సుధాకర్‌తో పాటు ఆయా గ్రామాల అంగన్‌వాడీ వర్కర్లు, ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

వికలాంగులకు సదావకాశం : యల్లమ్మ

ప్రజాశక్తి- కంబదూరు

నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల్లో ఉన్న శారీరక వికలాంగుల కోసం అనంతపురం టీవీ టవర్ వద్ద శిక్షణా కార్యక్రమాలను ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు సిబిఆర్ సెక్టార్ టీం లీడర్ యల్లమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణా కాలం ఒక సంవత్సరంపాటు ఉంటుందని, అడ్మిషన్ ఫీజు రూ.10వేలు చెల్లించాలని తెలిపారు. ఇందులో ఇంగ్లీష్‌బాషలో స్కిల్స్, కంప్యూటర్‌లో నైపుణ్యాలు, అకౌంట్స్‌లో నైపుణ్యాలు, సాఫ్ట్ స్కిల్స్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో శిక్షణ కోరే అభ్యర్థులు శారీరక వికలాంగులై, డిగ్రీ పూర్తీచేసిన వారు, ఫైనల్ ఇయర్ చదువుతున్న అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆర్డీటీ బత్తలపల్లి ఆస్పత్రి ప్రాంగణంలో నర్సింగ్ స్కూల్‌లో మహిళా అభ్యర్థులకు ఆరు నెలల పాటు ఈ శిక్షణను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందు కోసం అడ్మిషన్ ఫీజుగా రూ.5వేలు చెల్లించాలన్నారు. ఇందులో చేరే అభ్యర్థులు 21 సంవత్సరాలు దగ్గకుండా 30 సంవత్సరాలు మించకుండా అవివాహితులై ఉండాలన్నారు. ఈనెల 31వ తేదీలోపు ఆర్డీటీ ప్రధాన కార్యాలయం, సిబిఆర్ సెక్టార్, బెంగళూరుహైవే అనంతపురం వారిని సంప్రదించాలని తెలిపారు.

సంక్రాంతి చంద్రన్న కానుకలు పంపిణీ

ప్రజాశక్తి- బెళుగుప్ప

సంక్రాంతి పండుగను రాష్ట్ర ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్రాంతి కానులకను అందజేస్తున్నారని డిప్యూటీ తహశీల్దార్ గోవిందరాజులు, ఆర్ఐ భాగ్యమ్మ, టిడిపి నాయకులు మల్లికార్జునలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం సమీపంలో ఉన్న వన్నూరస్వామి కట్ట వద్ద సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాష్ట్ర ప్రజలు, రైతులను ఆదుకుంటోందన్నారు. ముఖ్యమైన పండుగలకు అన్ని వర్గాల ప్రజలకు కానుకలు అందజేసి పండుగను కుటుంబ సభ్యులు సంతోషంగా జరుపుకునేలా సిఎం కృషి చేస్తున్నారు. అనంతరం లబ్దిదారులకు చంద్రన్న సంక్రాంతి కానులకను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కంచిరాముడు, డీలర్లు మాలపాటి శివయ్య, తిరుమలరెడ్డి, నాయకులు ఆవులెన్న రాము తదితరులు పాల్గొన్నారు.

టిడిపి హయాంలో మైనార్టీలపై దౌర్జన్యం


వైసిపి నాయకులు దాదాఖలందర్

ప్రజాశక్తి- రాయదుర్గం

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పాలనలో మైనార్టీలకు రక్షణ కరువైందని, వారిని అణగదొక్కుతున్న వైఎస్ఆర్‌సిపి మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి దాదాఖలందర్ చెప్పారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజమండ్రిలో మౌజాన్ మహమ్మద్‌ఫారూన్‌పై దారుణంగా హత్యాకాండ జరిగిందని, దీనిపై సిబిఐ విచారణ జరపాలన్నారు. మైదుకూరులో దస్తగిరిని కాల్చివేసినట్లు చెప్పారు. కృష్ణాజిల్లాలో మైనార్టీకు చెందిన భవనాన్ని కూల్చివేశారన్నారు. మైనార్టీలను రాష్ట్ర ప్రభుత్వం అణగదొక్కుతోందని అన్నారు. గతంలో వైఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మైనార్టీలకు విద్య, ఉద్యోగ రంగాలలో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. పట్టణ కన్వీనర్ నబీస్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం మైనార్టీలను కించపరిచే విధంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వం మైనార్టీలపై దాడులు జరుగుతున్నా కళ్లుమూసుకుని ఉంటోందని, రాబోయే ఎన్నికల్లో టిడిపి మైనార్టీల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. మైనార్టీల అభివృద్ధి ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లోను, సంక్షేమ పథకాల అమలులోను తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధి చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు సభ్యులు శర్మాస్ హుసేన్, బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి ఎన్‌టి.సిద్దప్ప, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మాధవరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు దిలావర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
బుధవారం 3
జనవరి 2018

ప్రపంచఖ్యాతి గడించిన బళ్లారి రాఘవ



కళామతల్లి ముద్దుబిడ్డ బళ్లారి రాఘవ. నాటక రంగంలో ఆయన చేసిన సేవలు ప్రపంచ ఖ్యాతిగడించాయి. ఆయన నాటకాలు పాశ్చాత్య దేశాల కళాకారులనూ మైమరపించాయి. కళలు ప్రజల జీవన విధానం నుంచి పట్టాయి. పని, అలసట నుంచి పాటలు పుట్టాయి. ప్రజల నోళ్ల నుంచి ఎన్నో జీవనజానపదాలు మొగ్గతొడగి మానవనాగరికతకు పెట్టుబడిగా నిలిచాయి. సంపదున్న వారి దగ్గరికే అన్నీ చేరుతాయి అన్నట్లుగానే కాలక్రమంలో కలవారి విలాసాల కోసం, వినోదం కోసం, రాజభవనాలకు, జమీందార్ల సంస్థానాలకు చేరి ప్రజా కళలలు విరబూసాయి. భూమి కోసం, భుక్తి కోసం, దోపిడి విముక్తి కోసం జరిగిన సమరంలో ప్రజాకళలు నవశక్తులు పొందాయి. ఈ కృషిలో ప్రజానాట్యమండలి ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతమైన కృషి చేసింది. సమాజంలోని అత్యధిక మంది జీవితాలను కళావస్తువులుగా తీసుకుని బుర్రకథ, రాజకీయ హరికథ, పల్లెసుద్దులు, పాటలు, నాటికలు, నాటకాలు సృష్టించి ప్రజల చైతన్యాన్ని ఎంతో ఎత్తుకు తీసుకెళ్లడంలో ప్రజానాట్య మండలి కృషి అద్వితీయమైనది. ఇలాంటి సమరంలో బళ్లారి రాఘవ ప్రదర్శించిన కళా రూపాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి.

డి.గోవిందరాజులు
బళ్లారి రాఘవ సాంస్కృతిక ఉత్సవాల ఆహ్వాన సంఘం అధ్యక్షులు.

బళ్లారి రాఘవ జిల్లాకే గర్వకారణం




కళా ప్రపూర్ణ బళ్లారి రాఘవ జిల్లా వాసి కావడం జిల్లాకే గర్వకారణం. రాఘవ గడించిన ఖ్యాతి ప్రపంపంచంలో నాటక రంగ చరిత్రలో లిఖించబడింది. కరువుకు నిలయమైన జిల్లాలో కళాకారులు, కవులకు కొదవ లేదు. కళాకారులకు అనంత జిల్లా కాణాచిగా ఉంది. మాయాబజార్, భక్త పోతన, వంటి చిత్రాల దర్శకుడు కెవి.రెడ్డి జిల్లా వాసే, కల్లూరు సుబ్బారావు, పుట్టపర్తి రామకృష్ణచార్యులు, రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ వంటి కవులు, కళాకారులు, దర్శకులు జిల్లాలో జన్మించడంతో అనంత గడ్డకు వైభవం వచ్చింది. రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి, సింగమనేని నారాయణ, శాంతినారాయణ, రాయలసీమ ప్రజా గోశను వెలిగెత్తి చాటే వారు కూడా జిల్లాలోనే ఉండడం అదృష్టమే. బళ్లారి రాఘవ కళా సేవలు నేటి సమాజానికి చాటి చెప్పాల్సిన అవసరం ఉంది.

నారాయణస్వామి,
ఎల్‌కెపి కార్యదర్శి, అనంతపురం.

అభ్యుదయవాది బళ్లారి రాఘవ

దేశ శ్రేయస్సుకు దోహదపడే కథా చిత్రాలు 30 ఏళ్ల కిందట సమాజాన్ని తట్టి లేపే కళారూపాలు, నాటకాలు, చిత్రాలు చూశాం. నేడు నాసిరకం సరుకుగా సినిమా రంగం తయారైంది. రోజులు మారాయి. దేశం కోసం, నాదేశం వంటి ఆదర్శ సినిమాలు నాడు వచ్చాయి. నేడు పోకిరి, ఆయనకు ఇద్దరు, దొంగ పోలీస్ అసెంబ్లీ రౌడీ వంటి చిత్రాలను చూస్తున్నాం. సినిమా పోకడలు మారాల్సిన అవసరం ఉంది. ప్రజల వైపు ప్రజానాట్య మండలి నిలవడం అభినందనీయం. ప్రజలు తము జీవితానికి సంబంధించిన కళను సృష్టించారు. పురాతన ఇతిహాసాలు, ప్రబంధాలు కూడా పాలకులు కవులను ప్రోత్సహించి రాయించిన కావ్యాలే. పాలకుర్కి సోమన, అన్నమయ్య, వేమన, వీరబ్రహ్మం లాంటి వారు పాలక వర్గంతో సంబంధం లేకుండా ప్రజల కోసం సాహిత్యాన్ని సృష్టించారు. ఆధునిక కాలంలో కూడా ప్రజలు తమ జీవితాలను ప్రతిభింబించే కళను సృష్టించుకుంటున్నారు. ప్రశ్నించే కళలను పాలక వర్గం సహించే స్థితిలో లేవు. నేటి చలన చిత్ర కళా రంగంలో సమాజ చైతన్య కథలు కొరవడ్డాయి. ప్రజల సమస్యలను ప్రజలే పరిష్కరించుకోవాలని ప్రజా సాహిత్యాలు చాటుతున్నాయి.



రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి,
కేంద్ర సాహిత్య అవార్డు గ్రహిత


భారత జాతి రత్నం బళ్లారి రాఘవ



భారత జాతి గర్వించ దగిన జాతి రత్నం బళ్లారి రాఘవ. తాడిపత్రిలో పుట్టి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రంగస్థల కళాకారుడిగా చెరగని ముద్ర వేసుకున్న కళా ప్రపూర్ణ రాఘవను స్మరించు కోవడం సంతోషకరం. ప్రాశ్చత్య ధోరణులు నాటక రంగంలో చొప్పించిన ఆదర్శ కళాకారుడిగా ముద్ర వేసుకున్నారు. కళాకారులకు వేషాలు లేనప్పుడు బళ్లారి రాఘవ తన సంపాదనను వారికి వెచ్చించిన గొప్ప మానవతా వాదిగా చెరగని స్థానం సంపాదించారు. ఇలాంటి మహోన్నతుడి సేవలను స్మరించుకోవడానికి ప్రజానాట్య మండలి చేసిన కృషి అభినందనీయం. అలాంటి గొప్ప వ్యక్తిని నేటి తరానికి పరిచయం చేస్తూ నిర్వహిస్తున్న సాంస్కృతిక ఉత్సవాలు చరిత్రలో నిలిచిపోతాయి.

ఎలూరి ఎంగన్న, ప్రజాకవి.

ఆయన సేవలు అజరామరం



కళా ప్రపూర్ణ బళ్లారి రాఘవ కళా సేవలు అజరామరం. గొప్ప కళాకారుడి సేవలను మరొకసారి సమాజానికి చెప్పడానికి ప్రజానాట్య మండలి చేసిన కృషి అభినందనీయం. సమాజ మేల్కొలుపులో ప్రజానాట్య మండలి పాత్ర కీలకంగా నిలుస్తోంది. బళ్ళారి రాఘవ తాడిపత్రి పుట్టి తెలుగు నాటక రంగాన్ని ప్రపంచ నులమూలల వ్యాపింపజేశాడన్నారు. సాంస్కృతి ఉత్సవాల రూపంలో బళ్లారి రాఘవ కళా సేవలను స్మరించుకోవడం జిల్లాకు గర్వకారణం అన్నారు. ప్రజా నాట్య మండలి ప్రస్తుత పరిస్థితులను మేళవించి ప్రజా చైతన్యం కోసం ప్రదర్శించిన నాటకాలు ఉత్తేజాన్ని నింపుతున్నాయని, గత సంవత్సరం జిల్లాలో నిర్వహించిన వేమన సాహిత్య ఉత్సవాలు, నేడు బళ్లారి రాఘవ సాంస్కృతి ఉత్సవాలే తార్కానం. మహాత్మాగాంధీజీ చేత జేజేలు పొందిన మహావ్యక్తి రాఘవ. కళారంగం గొప్పతనాన్ని ఆనాడు ఆయన వివరించారు. ఆయన నాటకాలు నేటి పరిస్థితులకు అద్దపట్టేలా ఉంటాయి.

శాంతినారాయణ
ప్రముఖ కథా రచయిత



ఉత్సాహం.. ఉత్తేజభరితం..

◆ అనంతలో అట్టహాసంగా ప్రారంభం అయిన బళ్లారి రాఘవ రాష్ట్ర స్థాయి సాంస్కృతిక ఉత్సవాలు

◆ పాల్గొన్న కళాకారులు, సినీరంగ ప్రముఖులు

◆ ఆకట్టుకున్న కళారూపకాలు

కళా ప్రపూర్ణ, తెలుగు నాటక రంగ దిగ్గజం బళ్ళారి రాఘవ సాంస్కృతిక ఉత్సవాలు జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రజా నాట్య మండలి 9 వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకుని మూడు రోజుల పాటు నిర్వహించే బళ్ళారి రాఘవ ప్రజా సాంస్కృతిక ఉత్సవాలను స్థానిక లలిత కళాపరిషత్ లో ప్రారంభ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు వక్తలు బళ్లారి రాఘవ గొప్పతనాన్ని వివరించారు.

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్, సిటీ







బళ్లారి రాఘవ ప్రజా సాంస్కృతిక ఉత్సవాల ప్రారంభ సభలో పాల్గొన్న ప్రముఖులు



మాట్లాడుతున్న సినీ నటుడు ఎల్‌బి.శ్రీరాం



ఉత్సవాల్లో పాల్గొన్న పి.మధు



ప్రదర్శనకు వచ్చిన కళాకారులు



ప్రసంగిస్తున్న మాదాల రవి

గొప్ప వ్యక్తి బళ్లారి రాఘవ



భారతదేశం గర్వించ దగిన గొప్ప కళాకారుల్లో బళ్లారి రాఘవ ఒకరు. తెలుగు వాడిగా ఉంటూనే ప్రపంచ నలుమూలల నాటక రంగ ప్రసిద్ధతను చాటాడు. కన్నడ నాటక రంగంలో బళ్లారి రాఘవ స్థానం సుస్థిరం. తన తండ్రి రాఘవ సమకాలికుడు కావడం ఎంతో సంతోషంగా ఉంది. కళామతల్లి సేవలను సమజానికి అందించిన గొప్ప ప్రజాస్వామ్య వాది. స్వాతంత్ర్యం ముందు, స్వాతంత్ర్య తర్వాత కూడా బళ్లారి రాఘవ కళా సేవ సమాజాన్ని జాగృతం చేశాయి. కన్నడ నాటక రంగంలో రంగ స్థల నాటకాలలో రాఘవ ప్రసిద్ధి గాంచిన కళాకారుడు. తెలుగు, కన్నడ భాషా కళారూపాలకు విడదీయరానిది.

పైరే గౌడ
కర్నాటక కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహిత

కన్నడ నాటక రంగంలోనూ ఖ్యాతి

కళలు శక్తివంతమైన ఆయుధం

ప్రజలను చైతన్యవంతం చేసే వాటిల్లో కళలు చాలా శక్తివంతమైనవి. స్వాతంత్రానికి ముందు నుంచి ప్రజానాట్యమండలి ద్వారా ప్రజలను మేలుకొలిపే కార్యక్రమాలు రూపొందించడం జరుగుతోంది. శ్రమదోపిడీకి వ్యతిరేకంగా ఈ పోరాటం సాగుతూనే ఉంది. అనేక మంది ప్రముఖ నటులను తయారు చేయడంలోనూ ప్రజానాట్యమండలి పాత్ర కీలకం. రాబోయే కాలంలో మరింతగా ఐక్యంగా పోరాడాల్సిన అవసరముంది. రాష్ట్రంలో ఆ దిశగా కృషి జరగాలి.



చంద్రానాయక్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎపి ప్రజానాట్యమండలి.



కార్యక్రమానికి హాజరైన కళాకారులు, ప్రముఖులు



గేయాలు ఆలపిస్తున్న విద్యార్థులు



సభామందిరం వద్ద ప్రజాశక్తి బుక్‌హౌస్ పుస్తక ప్రదర్శన



బళ్లారి రాఘవ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ప్రముఖులు

చంద్రన్న బీమా పంపిణీ

ప్రజాశక్తి -ధర్మవరం టౌన్

పట్టణంలోని రాజేంద్ర నగర్‌కు చెందిన టైలర్ కైలాస్ (41) గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వార్డు ఇన్‌ఛార్జ్ చింతా పురుషోత్తం, జన్మభూమి కమిటీ సభ్యులు దేవరకొండ పురుషోత్తం, బీమామిత్ర పార్వతమ్మ మృతుని భార్య నాగలక్ష్మికి రూ.5 వేలు తక్షణ సాయం అందజేశారు. మిగిలిన మొత్తాన్ని త్వరలో అందజేస్తామని చెప్పారు.

సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి -రాప్తాడు

మండల పరిధిలోని బోగినేపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి డాక్టర్ షమీమ్‌తాజ్ హాజరై గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల ద్వారా గర్భవతులకు పౌష్టికాహారం, గుడ్లు అందిస్తున్నామన్నారు. గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ గురుమూర్తి, ఎంపిడిఒ జల్లా శ్రీనివాసులు, హౌసింగ్ ఎఇ వెంకటేశ్వర్లు, ఎపిఒ గోపాల్, ఏపిఎం చెన్నకేశవులు, మండల టిడిపి కన్వీనర్ ఎర్రగుంట నారాయణస్వామి, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఇంద్రశేఖర్, లక్ష్మినారాయణ, నారాయణస్వామి, రాము, శ్రీనివాసులు, ఎఎన్ఎం లక్ష్మిదేవి, లెప్రసీ చంద్రబాబు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకలు పంపిణీ

ప్రజాశక్తి -ముదిగుబ్బ

మండల పరిధిలోని మలకవేముల పంచాయతీలోని నాగారెడ్డిపల్లి గ్రామంలో రేషన్ లబ్ధిదారులకు చంద్రన్న కానుకలను మంగళవారం పంపిణీ చేసినట్లు టిడిపి మండల కన్వీనర్ దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని చౌకధాన్యపు డిపోలలో చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటరమణ, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి

ప్రజాశక్తి -రాప్తాడు

సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పెషలాఫీసర్ గురుమూర్తి, తహశీల్దార్ నాగభూషణం, ఎంపిడిఒ జల్లా శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని బోగినేపల్లి, పాలచెర్ల గ్రామాలలో 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయడం అభినందనీయం అన్నారు. అర్హులై ఉండి పింఛన్లు, రేషన్‌కార్డులు రాకుంటే దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. గ్రామంలో తాగునీటి సమస్యకు సంబంధించి ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ మల్లికార్జున, ఎపిఒ వెలుగు గోపాల్, హౌసింగ్ ఎఇ వెంకటేశ్వర్లు, ఏపిఒ చెన్నకేశవులు, ఎఇఒ భాగ్యశ్రీ, టిడిపి మండల కన్వీనర్ ఎర్రగుంట నారాయణస్వామి, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఇంద్రశేఖర్, లక్ష్మినారాయణ, నారాయణస్వామి, రాము, శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, డాక్టర్ షమీమ్‌తాజ్, ఎఎన్ఎం లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

ధర్మవరం, కొత్తచెరువులో ముఖ్యమంత్రి పర్యటన ఖరారు

11న సిఎం రాక

ఏర్పాట్లను పరిశీలించిన ఛీఫ్‌విప్, ఎమ్మెల్యే, కలెక్టర్

ధర్మవరంలో సభా వేదిక మార్పు



ముఖ్యమంత్రి పర్యటన స్థలం వద్ద సూచనలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

ప్రజాశక్తి -ధర్మవరం టౌన్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 11న ధర్మవరం, కొత్తచెరువు మండలాల్లో పర్యటించనున్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆయన జిల్లా పర్యటనకు రానున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లను జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు మంగళవారం పరిశీలించారు. ధర్మవరం పట్టణంలోని మేడాపురం క్రాస్ ఎదురుగా చెరువు వద్ద వేదికతో పాటు హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నారు. గతంలో యశోదా కాన్సెప్ట్ పాఠశాల ఎదుట స్థలం అనువుగా లేకపోవడంతో దానిని మేడాపురం క్రాస్ ఎదురుగా ఉన్న చెరువు వద్దకు మార్చారు. ఈ స్థలాన్ని కలెక్టర్ వీరపాండియన్, ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ మంగళవారం పరిశీలించారు. పుట్టపర్తి రోడ్డు నుంచి సభా వేదికకు రెండు కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఆ రెండు కిలో మీటర్లు రెండు రోడ్లు ఉండేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వీరపాండియన్, ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అధికారులకు సూచించారు. అక్కడి నుంచి కలెక్టర్ కొత్తచెరువుకు చేరుకుని చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డితో కలిసి బుక్కపట్నం చెరువులో జలహారతి నిర్వహించేందుకు కొత్తచెరువు మరువ వద్ద గల రేణుకా యల్లమ్మ గుడి దగ్గర ఏర్పాట్లు పరిశీలించారు. కాగ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పూర్తి షెడ్యూల్ రెండు రోజుల్లో వస్తుందని అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు బాలానాయక్, రామ్మోహన్, ధర్మవరం మున్సిపల్ ఛైర్మన్ బీరేగోపాలకృష్ణ, మార్కెట్ యార్డు ఛైర్మన్ కమతం కాటమయ్య, వైస్ ఛైర్మన్ గవ్వలబాబు, సాగునీటి సంఘం అధ్యక్షులు శ్యాంరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు చిప్పల మల్లికార్జున, కొత్తచెరువు టిడిపి నాయకులు సాలక్కగారి శ్రీనివాసులు, మండల కన్వీనర్ దామోదర్, నాయకులు దాల్‌మిల్‌సూరి, ఇరిగేషన్, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.



సీమంతాలు చేస్తున్న ఐసిడిఎస్ అధికారులు

సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి -రాప్తాడు

మండల పరిధిలోని బోగినేపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి డాక్టర్ షమీమ్‌తాజ్ హాజరై గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల ద్వారా గర్భవతులకు పౌష్టికాహారం, గుడ్లు అందిస్తున్నామన్నారు. గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ గురుమూర్తి, ఎంపిడిఒ జల్లా శ్రీనివాసులు, హౌసింగ్ ఎఇ వెంకటేశ్వర్లు, ఎపిఒ గోపాల్, ఏపిఎం చెన్నకేశవులు, మండల టిడిపి కన్వీనర్ ఎర్రగుంట నారాయణస్వామి, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఇంద్రశేఖర్, లక్ష్మినారాయణ, నారాయణస్వామి, రాము, శ్రీనివాసులు, ఎఎన్ఎం లక్ష్మిదేవి, లెప్రసీ చంద్రబాబు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు

గ్రామాల్లో పర్యటించిన అధికారులు

ప్రజాశక్తి -తాడిమర్రి

జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎంపిడిఒ దివాకర్, డిప్యూటీ తహశీల్దార్ కరుణాకర్ తదితరులు మంగళవారం పర్యటించారు. రామాపురం, కునుకుంట్ల గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో ఎంపిడిఒ, డిప్యూటీ తహశీల్దార్లు మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలన అనే నినాదంతో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జన్మభూమిలో ప్రజలు ఇచ్చిన అర్జీలకు వెంటనే పరిష్కారం చూపుతామన్నారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భవతులకు సామూహిక సీమంతాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల ఇంజనీర్లు సి.నాగేంద్ర, రమణయ్య పాల్గొన్నారు.

ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం

ఛీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి

ప్రజాశక్తి -బుక్కపట్నం

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ జన్మభూమి మా ఊరు కార్యక్రమం ద్వారా పరిష్కరిస్తామని చీఫ్‌విప్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చిలకలగడ్డపల్లి, నాయనవారిపల్లి, మదిరేబైలు, కొత్తకోట గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించే వేదికగా జన్మభూమి మాఊరు కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలు ఇచ్చే అర్జీలకు అధికారులు అక్కడికక్కడే పరిష్కారం చూపుతారన్నారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, మరుగుదొడ్లు, ఎన్టీఆర్ గృహాలు కావాల్సిన వారు దరఖాస్తులు అందజేయాలన్నారు. అనంతరం చిలకలగడ్డపల్లి, నాయనవారిపల్లి, మదిరేబైలు గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రవి, మండల కన్వీనర్ వెంకట నారాయణరెడ్డి, ఎంపిడిఒ విజయలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ ఈశ్వరయ్య, నాయకులు గంగాధర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుక పంపిణీ : మండల కేంద్రంలో ఎంపిపి చింతకాయల రవి, సర్పంచు సాకే.యశోద ఆధ్వర్యంలో చంద్రన్న కానుకలను రేషన్ కార్డుదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టోర్ డీలర్లు సయ్యద్‌బాషా, మాజీ ఎంపిపి బాలు, డీలర్లు చెన్నయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో కోళ్ల పందెం జూదరులు

రహస్య ప్రాంతాల్లో కోడిపుంజులకు శిక్షణ

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

సంక్రాంతి పండుగ వచ్చిందంటే గుర్తుకు వచ్చేది కోళ్ల పందేలు. గతంలో సరదాగా జరిగే ఆట నేడు జూదంగా మారింది. జూదం ఆడేందుకు వేలాది రూపాయలు వెచ్చించి కోడి పుంజులను కొందరు తీసుకుని వస్తున్నారు. ధర్మవరం పట్టణంతో పాటు పలు గ్రామాల్లో ఇప్పటికే కొందరు కోడిపుంజులను తీసుకుని వచ్చారు. పందేలు కాసేందుకు వాటికీ రహస్య ప్రాంతాల్లో శిక్షణ కూడా ఇస్తున్నట్లు తెలుస్తోంది. కోళ్ల పందేలు ఆడటం చట్టరీత్యా నేరమని తెలిసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. కొందరు జూదరులు కోస్తా జిల్లాల నుంచి మేలు రకం కోళ్లను తెప్పించి ధర్మవరం పట్టణంలోని పలు కోళ్ల ఫారాలలో రహస్యంగా ఉంచినట్లు సమాచారం. సంక్రాంతి ముందు పోలీసుల కన్ను కప్పి పందేల ద్వారా లక్షల రూపాయలు ఆర్జించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ఇప్పటికే వీటిపై దృష్టి సారించిన పోలీసులు కోడి పందేలు జరిగే ప్రాంతాలపై నిఘా ఉంచినట్లు తెలుస్తోంది. అయితే పోలీసులు కళ్లుగప్పి ఎలాగైనా పందేలను నిర్వహించుకోవాలని జూదరులు వారి ఆలోచనల్లో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో పోలీసులు కోడి పందెం జూదరులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారన్నది త్వరలో తెలియనుంది.

ముందస్తు అడ్మిషన్లపై స్పందించండి

ప్రజాశక్తి -ధర్మవరం టౌన్



వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పట్టణంలో ప్రయివేటు కళాశాలలు, పాఠశాలలు చేస్తున్న ముందస్తు అడ్మిషన్లపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయ అధికారిణి సరస్వతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పట్టణంలో ప్రయివేటు కళాశాలలు అప్పుడే ముందస్తు అడ్మిషన్లను ప్రారంభించారన్నారు. బహిరంగంగానే ఈ వ్యవహారం జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు కళ్లు మూసుకున్నారని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వీడాలన్నారు. లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నిరంజన్, దాము, వెంకటేశ్ నాయక్, చిన్ని, దుర్గ, రాఘవేంద్ర పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించని 'జన్మభూమి' ఎందుకు ..?

గ్రామసభలను అడ్డుకున్న సిపిఎం నాయకులు , ప్రజలు



తనకల్లు మండలంలోని గ్రామసభలో అధికారులపై ఆగ్రహం

ప్రజాశక్తి విలేకరులు

తనకల్లు : గత జన్మభూమి నుంచి ఉన్నసమస్యలను పరిష్కరించని జన్మభూమి మాఊరు గ్రామసభలు ఎందుకని ఇలాంటి కార్యక్రమాలు రద్దు చేయాలని సిపిఎం నాయకులు వి.వి.రమణ, శివన్న, ఎస్‌వి రమణ, ఇక్బాల్, శ్రీరాములు అన్నారు. మంగళవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలను సిపిఎం నాయకులు అడ్డుకున్నారు. మండలపరిధిలోని డి.చెక్కవారిపల్లి, కొక్కంటి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో అధికారులు మాట్లాడుతుండగా సిపిఎం నాయకుడు అడ్డుకున్నారు. మండలంలో గత మూడేళ్లనుంచి ఒక ఇళ్లకానీ, పింఛన్‌కానీ, రేషన్‌కార్డులు పంపిణీ చేయలేదని విమర్శించారు. అర్హులు సంక్షేమపథకాలకోసం దరఖాస్తులు ఇవ్వడానికి కార్యాలయాల చుట్టు తిరుగుతున్నా పట్టించుకోలేదన్నారు. జన్మభూమి కమిటీవారు చెప్పినవారికే ఇస్తున్నామని, మాచేతుల్లో ఏమీలేదని చెప్పి అధికారులు చేతులు ఎత్తేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలు పరిష్కరించని ఇలాంటి కార్యక్రమాలు ఎందుకు నిర్వహిస్తారని, వీటిని వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో 108 వాహనం గత ఆరునెలలనుంచి అందుబాటులోలేదని, ఎన్ని సమావేశాల్లో కోరినా, పట్టించుకోవడంలేదని అన్నారు. ఇక్కడ ఉండాల్సిన వాహనం కదిరి సమీపంలోని కుటాగుళ్లలో పెడుతున్నట్లు చెప్పారు. తనకల్లు మండలంల్లో 17 పంచాయతీలుండగా, కర్నాటక, చిత్తూరు సరిహద్దుల్లో ఎక్కువ గ్రామాలు ఉన్నాయన్నారు. ఏప్రమాదం జరిగినా వెంటనే స్పందించడానికి 108 అందుబాటులో లేదన్నారు. ఆవాహనం మండలకేంద్రంలో ఉండేలా చూడాలని కోరారు. స్పెషలాఫీసర్ కొండలరావు మాట్లడుతూ కర్నూల్ జోన్‌లో అధికారులతో సంప్రదించి 108 సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

కొక్కంటిలో అట్టర్ ప్లాప్: మొదటి రోజు మండలపరిధిలోని కొక్కంటిలో నిర్వహించిన జన్మభూమి మాఊరు గ్రామసభ అట్టర్‌ప్లాప్ అయింది. గ్రామసభలకు కనీసం పదిమంది ప్రజలుకూడా హాజరుకాకపోవటంతో అధికారులు ఆశ్చర్యానికి గురైయ్యారు. ఖాళీ కుర్చీలు దర్శనమించాయి. గ్రామ పరిధిలోదాదాపు ఆరుగ్రామాలున్నా, కనీసం 20మందిప్రజలుకూడా పాల్గొనకపోవడం గమనార్హం. దీంతో అధికారులు కేవలం 11మందికి పింఛన్లు పంపిణీ చేసి, సమావేశాన్ని ముగించారు.

కదిరి రూరల్ : అర్హులైన తమకు ఇంతవరకు పింఛను రాలేదని పలువురు బాధితులు అధికారుల ముందు వాపోయారు. మంగళవారం రూరల్ పరిధిలోని చలమకుంట్లపల్లిలో జరిగిన జన్మభూమి గ్రామసభలో పలువురు తమ సమస్యలను అధికారులకు ఏకరువు పెట్టారు. గోవిందమ్మ, వెంకటరమణమ్మ, ఉదయమ్మ, తదితరులు మాట్లాడుతూ అన్ని అర్హతలున్నా తమకు పింఛను వర్తించలేదని వాపోయారు. గోవిందమ్మ మాట్లాడుతూ తన భర్తకు పక్షపాతం వచ్చి మంచాన పడ్డాడని తాను ఎలా కూలి పనులకు కూడా వెళ్లలేని స్థితిలో ఉన్నానని పింఛను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు ప్రజలకా, లేక ప్రజాప్రతినిధులకా అని మండలపరిధిలోని బసప్పగారిపల్లివాసులు ప్రశ్నించారు. మంగళవారం ఐదోవిడత జన్మభూమి గ్రామసభలకు వెళ్తున్న అధికారుల వాహనాన్ని గ్రామస్తులు అడ్డుకుని, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తాగునీటికోసం గత 15రోజులుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఇంతవరకు ఎవరూ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కుంట్లపల్లిలో జరిగిన గ్రామసభలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. తాము మరుగుదొడ్లు నిర్మించుకున్నా బిల్లులు చెల్లించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్నిసంవత్సరాలముందు నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్లుకు ఓ ప్రజాప్రతినిధి కమీషన్లు తీసుకుని బిల్లులు చేయించారని ఆరోపించారు. స్పందించిన అధికారులు అర్హులకు న్యాయం చేస్తామని మాటీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇస్మాయిల్, ప్రత్యేకాధికారి శివప్రసాద్‌రాజు, ఎంపిడిఓ కావలి నాగరాజు, స్పెషలాఫీసర్ ఐవి. సుబ్బారెడ్డి,తహశీల్దార్ ఎల్‌రెడ్డి, ఎంపిటిసి శంకర్‌నాయుడు, నాయకులు జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : మండలపరిధిలోని కేశాపురం, మైలసముద్రం పంచాయతీల్లో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలకు స్పందన కరువైంది. ప్రజలు లేక గ్రామసభలు వెలవెలబోయాయి. వివిధ శాఖలాధికారులు తమ శాఖ సమాచారం చదివి వినిపించారు. ఈకార్యక్రమంలో సర్పంచులు లీలావతమ్మ, లలితకుమారి, స్పెషలాఫీసర్ ఓబులపతి, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.



ఓబుళదేవరచెరువు మండలంలోని గ్రామసభలో గందరగోళం

చెరువు కాలువ మరమ్మతు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-కొత్తచెరువు

బుక్కపట్నం చెరువునుంచి మైలేపల్లి చెరువుకు కట్టుకాలువ మరమ్మతు పనుల ప్రారంభమయ్యాయి తిరుమలదేవరపల్లి, లింగారెడ్డిపల్లి సర్పంచులు, ఆయాగ్రామాల రైతులు ఆధ్వర్యంలో పనులను జెసిబితో కాలువ పనులను మంగళవారం ప్రారంభించారు. కాలువ ముళ్లపొదలు, మట్టితోనూ పూడుకు పోయిందనిమరమ్మత్తులు త్వరగా పూర్తి చేస్తే, మైలేపల్లి చెరువుకు నీటిని ఇవ్వడం జరుగుతుందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. రైతులు, సర్పంచులు స్వచ్ఛందంగా పనులు చేపట్టారు. ఈకార్యక్రమంలో రామసుబ్బారెడ్డి, నాగరాజు, రాజప్ప, ఆయకట్టురైతులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకలు పంపిణీ

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

పేదవారు పండగపూట సంతోషంగా గడుపుకోవాలని ప్రభుత్వం చంద్రన్న కానుకను ప్రవేశపెట్టిందని నగర పంచాయతీ ఛైర్మన్ బెస్తచలపతి, పుడా ఛైర్మన్ కడియాల సుధాకర్ పేర్కొన్నారు. మంగళవారం నగర పంచాయతీలోని కోవెలగుట్టపల్లిలో చంద్రన్నకానుక సరుకులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే 13వార్డులో కౌన్సిలర్లు షేక్‌దిల్‌సాద్‌బీ, వెంకటరమణమ్మ, లక్ష్మీదేవి, మైనార్టీ నాయకులు మహమద్ రఫీ చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గజ్జల కళావతి, కోఆప్షన్ శ్రీనివాసులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక ఉద్యమాలకు ఊపిరి బర్ధన్

ప్రజాశక్తి-కదిరి రూరల్

దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమాలు, సంఘాల నిర్మాణంలో బర్ధన్ ఎనలేని కృషి చేశారని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో బర్ధన్ ద్వితీయ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ కార్మిక హక్కులకోసం ఆయన అలుపెరగని పోరాటాలు చేశారన్నారు. ఈకార్యక్రమంలో ఆపార్టీ పట్టణ కార్యదర్శి కదిరప్ప, లియాకత్ అలీ, కళావతి, టిఎండి ఇసాక్, ఇస్మాయిల్, సిఎండి ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో సీనియర్ పాత్రికేయుడు మృతి

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

మండలపరిధిలోని మామిళ్లకుంట్లపల్లిగ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు కృష్ణమరాజు (60) అనారోగ్యంతో మంగళవారం తెల్లవారు జామున మృతిచెందాడు. కృష్ణమరాజు కొంతకాలంగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ కర్నూల్‌లో చికిత్స చేయించుకున్నట్లు బంధువులు తెలిపారు. కృష్ణమరాజుకు మంగళశారం తెల్లవారుజామున గుండెపోటు రావడంతో మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు ఆంధ్రజ్యోతి, వార్త, వివిధ ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేశారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారైలు ఉన్నారు. కృష్ణమరాజు మృతిపట్ల మండల పాత్రికేయులు, అధికారులు తమ సంతాపం తెలిపారు.

న్యాయం చేయాలని వినతి

ప్రజాశక్తి-కొత్తచెరువు

మండలపరిధిలోని ఇరగంపల్లిలో సోమవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదానికి ముగ్గురు రైతులకు చెందిన గడ్డివాములు దగ్ధం అయ్యాయి. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో తమకు తీవ్ర నష్టం జరిగిందని బాధితులు అంకేముత్యాలమ్మ, అంకే సుబ్బరాయుడు, అంకే లక్ష్మీనరసమ్మ వాపోయారు. ఈమేరకు తమకు న్యాయం చేయాలని బాధితులు స్థానిక తహశీల్దార్ వసంతకుమార్‌కు వినతిపత్రం అందించారు.

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి - మాఊరు'



పుట్టపర్తిలోని గ్రామసభలో మాట్లాడుతున్న ఛీప్‌విప్ 'పల్లె'

ప్రజాశక్తి విలేకరులు


పుట్టపర్తి అర్బన్: నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వంకృషి చేస్తోందని ప్రభుత్వ ఛీఫ్ విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగర పంచాయతీలోని 1,2 వార్డుల్లో ఐదవవిడత జన్మభూమి మాఊరు కార్యక్రమం ఆయా కౌన్సిలర్లు ఓబులేసు, పిసి గంగన్నఅధ్యక్షతన జరిగాయి. 1వార్డులో పాల్గొన్న పల్లె మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కరించడమేలక్ష్యంగా జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. నగర పంచాయతీలో శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.42 కోట్లు మంజూరైందని చెప్పారు. ఈకార్యక్రమంలో ప్రత్యేకాధికారి భరత్‌కుమార్, ఆర్డీవో రామమోహన్, మున్సిపల్ కమిషనర్ విజయభాస్కర్‌రెడ్డి, ఆయాశాఖల అధికారులు, మున్సిపల్ ఛైర్మన్ బెస్తచలపతి, పుడా ఛైర్మన్ కడియాల సుధాకర్, పార్టీ పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, నాయకులు చెన్నకేశవులు, చింతా దామోదర్, బివి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు: సమస్యల పరిష్కారానికే జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషా పేర్కొన్నారు. మండలపరిధిలోని జోగన్నపేట, అల్లుగుండు పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. అల్లుగుండు పంచాయతీలో జరిగిన గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా మాట్లాడుతూ అల్లుగుండు, జోగన్నపేట పంచాయతీల్లో అర్హులైనవారికి పింఛన్లు, రేషన్‌కార్డులు, ఎన్టీఆర్‌గృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో స్పెషలాఫీసరు సాజిదాబేగం, తహశీల్దార్ ఎ.కళీవతి, ఎంపిడిఓ మగ్బుల్‌బాషా, ఎంపిపి మాబూసాబ్, నాయకులు నాగభూషణంనాయుడు, అబ్దుల్‌ఖాదర్, గాజేఖాన్ ఫయాజ్, మాజీ సర్పంచ్ రాజు, దేవానంద్, తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : సమస్యల పరిష్కారానికే జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని స్పెషలాఫీసర్ వన్నూరుస్వామి, ఎంపిడిఓకె కె.శ్రీరాములు, తహశీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండలపరిధిలోని గొడ్డివెలగల, జీన్లకుంట పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ: మండలపరిధిలోని చారుపల్లిలో మంగళవారం జన్మభూమి మాఊరు గ్రామసభ సర్పంచి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ప్రభుత్వం అందజేస్తున్న ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ హమీద్, ఇఒఆర్‌డి సాంబయ్య, ఆయుర్వేద వైద్యులు సులేమాన్, రెడ్డిపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర సిహెచ్‌ఓ రామచంద్రారెడ్డి, వైద్యులు నాగార్జునరెడ్డి, సర్వేయర్ ఆంజనేయులు, పిఆర్ జెఇ గుప్త, ట్రాన్స్‌కో ఎఇ వెంకటేశ్వర్లు, ఎంఇఒ వేమనారాయణ, విఆర్‌ఓ జయసుధ, టిడిపి నాయకులు రమణారెడ్డి, చిందబరరెడ్డి, చంద్ర, వెంకటరెడ్డి, ఎంపిటిసి వెంకటనారాయణరెడ్డి, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

తలుపుల : మండలపరిధిలోని ఉడమలకుర్తి పంచాయతీలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో మాజీఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైనవారికి సంక్షేమపథకాలు అందుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ పోలప్ప, తహశీల్దార్ శివయ్యతో పాటు ఆయాశాఖల అధికారులు, టిడిపి మండల కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి, సర్పంచి తదితరులు పాల్గొన్నారు.



నల్లచెరువు మండలంలోని గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే అత్తార్



వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న అభిమానులు

వృద్ధులకు అన్న, వస్త్ర దానం

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

పట్టణంలోని బాలాజినగర్‌లో ఉన్న వృద్ధాశ్రమంలో మంగళవారం సల్మాన్‌ఖాన్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు వస్త్రాలు దానం చేసి వారికి భోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అభిమానుల సంఘం అధ్యక్షులు ఆరీఫ్, మన్సూర్, సుహెల్, ముసవీర్, దాదు, ఫైజల్ తదితరులు పాల్గొన్నారు.

12న స్వామి వివేకానంద జయంతి

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

యువతకు స్ఫూర్తి దాయకుడు అయిన స్వామి వివేకానంద 155వ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరుపుకుందామని బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారధి, పట్టణ అధ్యక్షులు ఆదర్శకుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఈ విషయంపై ఆర్అండ్‌బి అతిథి గృహంలో నాయకుల సమావేశమైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి జనవరి 12న చిన్నమార్కెట్ నుండి ప్రధాన వీధుల గుండా యువ చైతన్య ర్యాలీ , అదేవిధంగా యువజన వారోత్సవాలలో భాగంగా 12వ తేది నుంచి 19వ తేది వరకు స్వచ్ఛ భారత్, వివేకానంద జీవిత విశేషాలపై వ్యాసరచన పోటీలు, వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వరప్రసాద్, రమేష్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, తిరుమలేష్, అశోక్‌కుమార్, ఉదయ్‌కుమార్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డీలేని రుణాలు మంజూరు

ప్రజాశక్తి-చిలమత్తూరు

గతంలో మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు మంజూరయ్యేవని, 2015 అక్టోబర్ నుంచి 2017 జూన్ వరకు రుణాల చెల్లింపులో సక్రమంగా వ్యవహరించిన మహిళాసంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరైనట్లు వెలుగు ఎపిఎం నారాయణ తెలిపారు. మండలంలోని 791 మహిళా సంఘాలకు రూ.1,32,21,000ల రుణాలు మంజూరయ్యాయన్నారు. జన్మభూమి గ్రామసభలోల మహిళా సంఘాల సభ్యులు రుణపుస్తకం, పొదుపు పుస్తకాన్ని తీసుకొని వెళ్లి మంజూరైన వడ్డీలేని రుణపత్రాన్ని తమ సిబ్బంది వద్ద పొందవచ్చునన్నారు. మహిళా సంఘాల సభ్యుల పిల్లలకు 9, 10, ఇంటర్ ఐటిఐ చదువుతున్న విద్యార్థులకు చంద్రన్న బీమా పథకం కింద ఉపకార వేతనాలు కూడా మంజూరయ్యాయని పిల్లల వివరాలు జన్మభూమి గ్రామసభల్లో నమోదు చేసుకోవచ్చునన్నారు. అర్హులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జన్మభూమిలో తాగునీటి సమస్యపై వివాదం

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

మండల పరిదిలో 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో గంగంపల్లి గ్రామ పరిధిలోని కొండ్రెడ్డిపల్లి గ్రామస్తులు తాగునీటి సమస్యపై జన్మభూమి అధికారులను నిలదీశారు. తమకు మూడు నెలల నుంచి తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నామని బోరులో నీరు సమృద్ధిగా ఉన్నా తమకు తాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అధికారులతో వాగ్వివాదానికి దిగారు. అంతలో అక్కడే ఉన్న జడ్పీటీసీ ఇందిరమ్మ, ఎంపిపి కలగజేసుకొని రెండురోజుల్లో నీటి సమస్య తీరుస్తామని హామీ ఇచ్చారు. సమస్య తీర్చకపోతే ఆందోళన చేస్తామన్నారు.

బాలయ్య హామీలు.. నీటిమూటలు

వైసిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి నవీన్‌నిశ్చల్



మాట్లాడుతున్న నవీన్ నిశ్చల్

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

పట్టణంలో కొన్ని దశాబ్దాలుగా ఉన్న నీటి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బాలకృష్ణ చెబుతుండటం హాస్యాస్పందంగా ఉందని, ఆయన హామీలన్నీ నీటిమూటలేనని వైసిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి నవీన్‌నిశ్చల్ ఎద్దేవా చేశారు. మంగళవారం నవీన్ నివాసంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. రూ.194 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్ నుండి హిందూపురం వరకు ప్రత్యేక పైపులైను ఏర్పాటు చేస్తానని ప్రజలను మరోసారి మోసం చేయడానికి సిద్ధమయ్యారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ ఎన్నికల సమయంలో పురం నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని, పరిశ్రమలు తీసుకువస్తానని, లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములను స్వాధీనం చేసుకొని పరిశ్రమలు ఎక్కువగా తీసుకొని వస్తానని ఇక్కడే స్థిరనివాసం ఏర్పాటు చేసుకొని ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని చెప్పి ఒక్క హామీని సైతం నెరవేర్చలేదన్నారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యపై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తే బాలయ్యలో కదలికలు వచ్చి వెంటనే ట్యాంకర్లను ఏర్పాటు చేసి నీరు సరఫరా చేశారన్నారు. దీనితో పాటు పిఎబిఆర్ మరమ్మతుకు నిధులు తీసుకువచ్చారన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి హిందూపురానికి ప్రత్యేక పైపులైను ఏర్పాటు కోసం రూ.194 కోట్లతో పనులు ప్రారంభించడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. జీడిపల్లికే జలాల కేటాయింపు లేదని, జీడిపల్లి గొల్లపల్లి రిజర్వాయర్‌కు నీళు వస్తే గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా ఆ నియోజకవర్గంలోని 265 చెరువులకు, ధర్మవరం, పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాల చెరువులతో పాటు కియా కార్ల పరిశ్రమ దీనికి అనుసంధానంగా వస్తున్న 24 పరిశ్రమలకు నీటిని అందించాల్సి ఉందన్నారు. వీటితో పాటు ఇక్కడి నుంచి చిత్తూరు జిల్లాకు సైతం నీటి సరఫరా కావాల్సి వుంది. ఈ నేపథ్యంలో హిందూపురానికి నీళ్ళు ఎక్కడి నుంచి తెస్తారని వారు ప్రశ్నించారు. అధికారికంగా జల కేటాయింపు లేని ప్రాజెక్టు ద్వారా జలాలను తీసుకువచ్చి పురంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరిస్తానని చెప్పడం అవివేకమన్నారు. అధికారికంగా కేటాయింపు ఉన్న పిఎబిఆర్ నీటి నీటి ప్రాజెక్టుల ద్వారా రాయదుర్గం, కల్యాణదుర్గం, మడకశిర, హిందూపురం నియోజకవర్గాల చెరువులన్నింటికి నీళ్లు అందుతున్నాయని ఆ సమయంలో జనాభా ప్రాతిపదికన 10 ఎమ్ఎల్‌డి పట్టణానికి కేటాయించారని దీనిని నాణ్యత చేసి 10 ఎమ్ఎల్‌డి పెంచి 20 ఎమ్ఎల్‌డిల నీటిని తీసుకొని వస్తే పురంలో నెలకొన్న నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని చెప్పారు. దీనిని విస్మరించి మిగులు జలాలు వచ్చే వాటితో ప్రజల దాహార్తి తీర్చుతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్‌టిఆర్ వారసుడిగా ఆయన పేరు చెడగొడుతున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, కౌన్సిల్ ప్రతిపక్ష నేత శివ, పట్టణ అధ్యక్షులు మల్లికార్జున, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఫజులూర్ రెహమాన్, కౌన్సిలర్ ఆసిఫ్, నాయకులు రమేష్, బాలాజి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వీరపాండియన్,పక్కన ఎమ్మెల్యే పార్థసారధి

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

ఎమ్మెల్యే బికె పార్థసారథి

ప్రజాశక్తి-పెనుకొండ రూరల్

మండల వ్యాప్తంగా ఉన్న పలు గ్రామాల ప్రజలకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే బికె పార్థసారధి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మునిమడుగు, గుట్టూరు పంచాయతీలలో 5వ విడుత జన్మభూమి, మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే బికె పార్థసారధి, జిల్లా క లెక్టర్ వీరపాండియన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బికె పార్థసారధి మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాలకు రూ.260కోట్లతో తాగునీటి సమస్య పరిష్కరించామని,హంద్రినీవా కియా కార్లపరిశ్రమ ద్వారా 40వేల ఉద్యోగాలు తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మరుగుదొడ్ల బిల్లులు రావడం లేదని పె ద్ద ఎత్తున మహిళలు పెద్ద ఎత్తున చుట్టుముట్టి ఎమ్మెల్యే బికె పార్థసారధితో వాగ్వివాదానికి దిగారు. సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు శాంతించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వీరపాండియన్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు.కియా కార్ల పరిశ్రమను పరిశీలించేందుకు ఎండి కిమ్ పరిశ్రమకు విచ్చేస్తున్నారని చెప్పారు. పెనుకొండ, సోమందేపల్లి రొద్దం మండలాల్లో పలు పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ రామ్మూర్తి, తహశీల్దార్ హసీనాసుల్తానా, ఎంపిడిఒ శంకరప్ప, ఎంపిపి యశోదా కేశవయ్య, జడ్పీటీసీ నారాయణస్వామి, ఎపిఒ రాజశేఖర్, సిడిపిఒ జ్యోష్ను, రమేష్, సిద్ధలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

21న దళిత గ్రామ స్వరాజ్యయాత్ర

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

స్వరాజ్యం అందరికి సమానం అని తెలియజేయడానికి ఈ నెల 21 న మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దళిత గ్రామ స్వరాజ్య యాత్రకు దళితులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎం. ఓబులేసు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. పామిడి మండలం, కత్రిమల గ్రామంలో నిర్వహించే స్వరాజ్య యాత్ర సభకు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు కల్లూరి చెంగయ్య ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. గుంటూరులోని పత్తిపాడు మండలం, పెదకొట్టుపాడులో దళితులపై దౌర్జన్యం చేసి దాడి చేసిన వారిని ఎస్సీ, ఎస్టీ యాక్టు కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తూర్పు గోదావరి జిల్లా, కొత్తకోట మండలం, అవిడి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని వంగవీటి రంగా మోహన్ రంగ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఉత్తమ బాల ప్రోత్సాహక రత్న బిరుదు ప్రదానం

ప్రజాశక్తి-చిలమత్తూరు

స్థానిక ఉర్దూ ఉన్నతపాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు రాయపాటి శివకు ఉత్తమ బాల ప్రోత్సాహక రత్న బిరుదు వరించింది. మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, ఉపాధ్యాయులు హాఫీస్‌ఖాన్, మహ్మద్ దౌలా, సలీమాబీ, పిఇటి రామ్మూర్తి తదితరులు బిరుదును ప్రదానం జరిగిన సందర్భంగా ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానించారు. విద్యార్థుల కళలను వెలికి తీస్తూ సృజనాత్మకతకు పదును పెట్టిన సందర్భంగా విజయనగరం జిల్లాలోని బండారు బాలనంద సంఘం వారు ఈ బిరుదును ప్రదానం చేశారు.



ఉపాధ్యాయున్ని అభినందిస్తున్న సహోధ్యాయులు

వైభవంగా పెద్దమ్మ జాతర

ప్రజాశక్తి - కూడేరు

మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో మంగళవారం పెద్దమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అ కార్యక్రమంలో అధికసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలి

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

న్యాయవాదులు వారు ఎదుర్కొనే సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని సీనియర్ న్యాయవాది రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం బిసి న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు శివశంకర్ అధ్యక్షతన బిసి న్యాయవాదుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా సీనియర్ న్యాయవాది రామచంద్రారెడ్డి, బిసి నాయకులు అంబికా లక్ష్మినారాయణ పాల్గొన్నారు. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని, ప్రతి ఒక్కరూ ఐక్యంగా సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

అంబికా మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలను బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషిచేస్తానన్నారు. కోర్టు ఆవరణంలో న్యాయవాదుల బార్ అసోషియేషన్, సైకిల్ షెడ్ ఏర్పాటుకు కృషిచేస్తానని తెలిపారు. అనంతరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బార్ అసోషియేషన్ అధ్యక్షులు నాగరాజురెడ్డి, ఎపిపి సుదర్శన్, న్యాయవాదులు సిద్దు, మనోహర్‌చెడ్డి, నాగప్ప, గోపాలకృష్ణ, ఇందాద్, శ్రీరాములు, రత్నమ్మ, వసుంధర పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు



బాధితులకు ఆర్థికసాయం అందజేస్తున్న విసి

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఎస్కేయూ

విశ్వవిద్యాలయంలో సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతిచెందిన సి.బాబునారాయణ కుటుంబానికి నాన్‌టీచింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేశారు. రూ. లక్ష విలువైన చెక్కును మంగళవారం అందజేశారు. మృతుని భార్య రాధమ్మకు వైస్‌ఛాన్సలర్ కె.రాజగోపాల్, రిజిస్ట్రార్ కె.సుధాకర్‌బాబు చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు రామకృష్ణ, కేశవరెడ్డి, నాగయ్య, తిమ్మప్ప, లక్ష్మీకరబాబు, కెవి.రమణారెడ్డి, నరసింహులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

4న బహిరంగ వేలం

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

మండల పరిధిలోని గంగాదేవిపల్లి గ్రామం గంగాభవాని దేవస్థానంలో తలనీలాలు, టెంకాయల విక్రయం, హోటల్, వసతిగదుల నిర్వహణకు ఈనెల 4న బహిరంగవేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఒ చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు రూ.25 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చునని తెలిపారు.

'జన్మభూమి'లో అధికారుల నిలదీత

ప్రజాశక్తి విలేకరులు

జిల్లాలోని ఆయా మండలాల్లో మంగళవారం ప్రారంభించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమాల్లో ప్రజలు పలు సమస్యలపై అధికారులను నిలదీశారు.

వజ్రకరూరు : ఇంటి పట్టాలు పంపిణీ చేయరా అంటూ లబ్ధిదారులు జన్మభూమి అధికారులపై మండిపడ్డారు. మండల పరిధిలోని ధర్మపురి, గూళ్యపాల్యంలో నిర్వహించిన గ్రామసభల్లో పలు సమస్యలపై ప్రజలు అధికారులను నిలదీశారు.

పుట్లూరు : మండల పరిధిలోని కోమటికుంట్ల, ఎ.కొండాపురంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో వృద్ధులు అధికారులను నిలదీశారు. కోమటికుంట్ల గ్రామ వృద్ధులు ఎన్నిసార్లు పింఛన్లకు దరఖాస్తులు చేసుకున్నా ఎందుకు మంజూరు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎ.కొండాపురంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీరాములు చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు పుల్లన్న, ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు: మండలంలోని దోసలుడికి గ్రామంలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ అధికారులపై ఆగ్రహంవ వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన వృద్ధురాలు నాగమ్మ తాను ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా ఇళ్ల కానీ పింఛన్ కానీ రాలేదని ఎమ్మెల్యేతో మొరపెట్టుకోవడంతో ఆయన అక్కడ ఉన్న అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పెద్దవడుగూరు : మండల పరిధిలోని క్రిష్టిపాడు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో అధికారులపై ప్రజలు ధ్వజమెత్తారు. పింఛన్లు, పక్కాగృహాల వర్తింపులో ఒకే వర్గానికి ప్రాధాన్యతనిస్తూ అర్హులకు అన్యాయం చేశారంటూ ఆరోపించారు.



పామిడి మండలంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ

గుంతకల్లు రూరల్ : మండల పరిధిలోని కసాపురంగ్రామంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలను ఎస్ఎఫ్ఐ నాయకులు అడ్డుకున్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్, శ్రీనివాసులు, తిక్కస్వామి, మహేష్ తదితరులు మాట్లాడుతూ గత నాలుగు విడతల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాలలో పలుమార్లు అర్జీలు ఇచ్చినా ఎటువంటి పరిష్కారాలు చూపలేదని విమర్శించారు. కేవలం టిడిపి ప్రభుత్వం ఉనికిని చాటుకునేకి ప్రజలను మభ్య పెట్టడానికే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. అధికారులు, పోలీసులు నచ్చ జెప్పడంతో కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగించారు.

పామిడిరూరల్: సమస్యలు పరిష్కరించనప్పుడు మొక్కుబడిగా సమావేశాలెందుకు అని పి.కొండాపురం గ్రామంలో జన్మభూమి గ్రామసభను గ్రామస్తులు అడ్డుకున్నారు. ఏళ్లు గడుస్తున్నా తాగునీరు, సీసీరోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఎస్ఐ రవిశంకర్‌రెడ్డి గ్రామస్తులతో మాట్లాడి కార్యక్రమాన్ని నిర్వహింపజేశారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-పుట్లూరు

ఎన్ఆర్ఐ అండ్ భూమిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో సర్పంచి లక్ష్మీదేవి, తహశీల్దారు పుల్లన్న, ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ మధుసూదన్‌రెడ్డి మండల కేంద్రంలో వాటర్‌ప్లాంట్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్ఆర్ఐ అండ్ భూమిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.6 లక్షలు వెచ్చించి వాటర్ ప్లాంటు ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామస్తులు నీటిని వృధ్ధాచేయకుండా వాడుకోవాలని కోరారు. తన నానమ్మ జ్ఞాపకార్థం వాటర్‌ప్లాంటును ప్రారంభించినట్లు ఎన్ఆర్ఐ అండ్ భూమిరెడ్డి ట్రస్ట్ సభ్యులు శాలిక, ట్వియాషా, నిశిక, వైద్యులు సుజాత, శ్యాంసుందర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు సునీత, పోలిరెడ్డి, సర్పంచులు మహేశ్వరరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, దస్తగిరి, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి గ్రామసభలు



గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యామినీబాల

ప్రజాశక్తి విలేకరులు

బుక్కరాయసముద్రం: ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే యామినీబాల అన్నారు. మండలంలోని నీలంపల్లి, జంతులూరు గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆమెతో పాటు టిడిపి రాష్ట్ర పరిశీలకుడు ఆలం నరసానాయుడు, జడ్పిటిసి రామలింగారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమపథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అశోక్‌కుమార్, ఎంపిటిసి నారాయణస్వామి, సర్పంచులు రామానాయుడు, గుర్రప్ప, ఎంపిడిఒ ప్రదీప్‌కుమార్, తహశీల్దారు రామకృష్ణయ్యతో పాటు ఆయాశాఖల అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

శింగనమల : ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేమని ఎమ్మెల్యే యామినీబాల అన్నారు. మండల పరిధిలోని రాచేపల్లి, తరిమెల గ్రామంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అమ్ములదిన్నె శ్యాలినీ, ఎంపిపి అమృత, తహశీల్దారు నాగేంద్ర, ఎంపిడిఒ జయరాంతో పాటు ఆయాశాఖల అధికారులు, నాయకులు, ప్రజలు పాలొగన్నారు.

గుంతకల్లు : ఆర్థికస్థోమత లేని పేదలు కూడా సంక్రాంతి పండుగను సంబరంగా చేసుకోవాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు పేదలకు ఉచితంగా సంక్రాంతి కానుకను అందిస్తున్నాడని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కోడెల అపర్ణ అన్నారు. మంగళవారం స్థానిక 2వ వార్డులో వార్డు కౌన్సిలర్ గుణశేఖర్ అధ్యక్షతన జన్మభూమి మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అమలు చేయలేని అనేక ప్రజా సంక్షేమ పథకాలను టిడిపి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యతని స్వచ్ఛ గుంతకల్లు లక్ష్య సాధనకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛైర్మెన్ శ్రీనాథ్‌గౌడ్, కమీషనర్ వై.సత్యనారాయణ, ఎంఇ ఈశ్వరయ్య, సిఎస్‌డిటి సుబ్బలక్ష్మీ, కౌన్సిలర్లు గుత్తి యాస్మిన్, బి.దేవి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటానికే జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తాడిపత్రి మున్సిపల్ ఛైర్ పర్సన్ వెంకటలక్ష్మి అన్నారు. స్థానిక రజకపేటలో 5వ వార్డు కౌన్సిలర్ డివి.కుమార్ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆకుతోటపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న విసి

యల్లనూరు : మండల పరిధిలోని నీర్జాంపల్లి, వెంకటాంపల్లి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాధాక్రిష్ణ, తహశీల్దారు నాగరాజు, ఎంపిడిఒ విష్ణుప్రసాద్ ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

నార్పల: ప్రజాసమస్యలను పరిష్కరించటం కోసమే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిపి ఆకుల అరుణ, జడ్పిటిసి ఆలం శిరీష అన్నారు. మండల పరిధిలోని నాయనపల్లి, వెంకటాంపల్లి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రీధర్‌బాబు, ఎంపిడిఒ సాల్మన్‌రాజ్, టిడిపి జిల్లా కార్యదర్శి ప్రతాప్‌చౌదరి, వెంకట్ ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటనరసానాయుడుతో పాటు నాయకులు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.


పెద్దపప్పూరు : మండల పరిధిలోని జూటూరు, ధర్మాపురం గ్రామాల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రమాదేవి, ఎంపిడిఒ అనురాధ, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఆయాశాఖల అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎస్కేయూ : రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఛాన్సలర్ కె.రాజగోపాల్ తెలిపారు. యూనివర్సిటీ పరిధిలోని ఆకుతోటపల్లి ఇందిరమ్మకాలనీలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభకు హాజరైన విసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ హెచ్.లజపతిరాయ్, రిజిస్ట్రార్ కె.సుధాకర్‌బాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కృష్ణకుమారి, ప్రోగ్రాం ఆఫీసర్ వరలక్ష్మి, వెలుగు ఆఫీసర్ చంద్రమౌళి, సర్పంచ్ మేకల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

బిఇడి కళాశాల ఆధ్వర్యంలో : శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం బిఇడి కళాశాల బృందం ఆధ్వర్యంలో మన్నీల గ్రామంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ ఫణీశ్వరరాజు, అధ్యాపకులు పాల్గొన్నా రు.

గుంతకల్లు : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దోసలుడికి గ్రామం దళితవాడలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలూ సమానమే అని చెప్పేందుకే ఈ కార్యక్రమాన్ని దళితుల కాలనీలో ఏర్పాటు చేయించానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయల్ రామయ్య, జడ్పీటీసీ మాత్యనాయక్, సర్పంచి చంద్రశేఖర్, తహశీల్దారు హరిప్రసాద్, మార్కెట్ యార్డు ఛైర్మెన్ వెంకటేశులు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కూడేరు : మండల పరిధిలోని గొటుకూరు, కమ్మూరు గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో అనంతపురం ఆర్డీవో మలోలా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వందశాతం పూర్తి చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గొటుకూరు గ్రామానికి రహదారిని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, వడ్డ సుంకమ్మ, పి.కిష్టమ్మ, ఆయాశాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



గుంతకల్లు మండలంలోని గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అశ్వర్థ నారాయణస్వామి కళ్యాణం

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

మండల పరిధిలో శ్రీఅశ్వర్థనారాయణస్వామి, శ్రీభవాని భీమలింగేశ్వర స్వామివార్ల కళ్యాణాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రతినెలా పున్నమి సందర్భంగా స్వామివార్ల కళ్యాణం నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. మంగళవారం పున్నమి కావటంతో తాడిపత్రికి చెందిన జింకా నాగరాజు దంపతులు ఆలయ అర్చకులచే స్వామివార్లకు కళ్యాణం జరిపించారు. ఈ సందర్భంగా అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ నాగిరెడ్డి, ఇఒ చంద్రమౌళి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రిగ్స్ పోటీలు

ప్రజాశక్తి-నార్పల

నార్పల ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న మిల్కాసింగ్ జోన్ ఎపి స్కూల్ గేమ్స్ గ్రిగ్స్ పోటీలు మంగళవారం ముగిసినట్లు పీడీ నాగేష్ తెలిపారు. వివిధ పాఠశాలలకు చెందిన బాలికలు హ్యాండ్‌బాల్, వాలీబాల్, త్రోబాల్, కబడ్డీ, లాంగ్‌జంప్, రన్నింగ్ తదితర పోటీల్లో తలపడ్డారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన టీములను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగు తుందన్నారు. గ్రిగ్స్ సజావుగా జరగడానికి సహకరించిన పూర్వ విద్యార్థులు, సీనియర్ క్రీడాకారులు, భోజన సౌకర్యం కల్పించిన దాతలకు ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, పీడీ నాగేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



క్రీడాకారిణులను పరిచయం చేసుకుంటున్న ఎంపిపి

పేదల సంక్షేమమే ధ్యేయం

మంత్రి పరిటాల సునీత

ప్రజాశక్తి -రామగిరి

పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నామని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. రామగిరి మండలంలోని గంతిమర్రి పంచాయతీలో 5వ విడత జన్మభూమి -మాఊరు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెనుబోలు గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించినటువంటి అంగన్‌వాడీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. గ్రామంలో రూ.7 లక్షల వ్యయంతో సిసి రోడ్డు ఏర్పాటు చేశారు. అలాగే సామూహిక సీమంతాలు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. మహిళలకు పసుపు, కుంకుమ, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ ద్వారా గర్భిణులకు పౌష్టికాహారాన్ని తెలియజేస్తున్నట్లు తెలియజేశారు. వైద్య పరీక్షలు నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని వినతులను మంత్రి స్వీకరించారు.

జిల్లా వ్యాప్తంగా 10 రోజుల వ్యవధిలో 1003 గ్రామ పంచాయతీలు, 373 మున్సిపాలిటీ వార్డులలో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ముందస్తు ప్రణాళికలతో ఆయా ప్రాంతాల్లో జన్మభూమి కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ప్రస్తుతం జిల్లాలో 5 రెవిన్యూ డివిజన్లకు ఐదుగురు ఐఎఎస్, ఐఎస్ఎఫ్ ఉన్నతాధికారులను పర్యవేక్షణ అధికారులుగా నియమించామన్నారు. ఈకార్యక్రమంలో ఏపిఎమ్ఐపి పిడి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీ ఛైర్మన్ చమన్‌సాబ్, రామ్మూర్తినాయుడు, నెట్టెం వెంకటేశ్, తహశీల్దార్ ఆదినారాయణ, ఎంపిడిఒ తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న మంత్రి పరిటాల సునీత

విద్యతోనే మహిళలకు రాజ్యాధికారం

రన్ ఫర్ ఉమెన్ ర్యాలీలో సాకే నరేష్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

విద్యతోనే మహిళలకు రాజ్యాధికారం లభిస్తుందని బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సాకే నరేష్ పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో రన్ ఫర్ ఉమెన్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక గీతామందిరం వద్ద నిర్వహించిన అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ సప్తగిరి సర్కిల్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సాకే నరేష్ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రతి పోలీస్ స్టేషన్ లో జిపిఎస్ విధానాన్ని తీసుకురావాల్సి ఉందన్నారు. అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో మహిళా పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేయాలని స్త్రీ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన సావిత్రిబాయి అందరకీ ఆదర్శనీయమన్నారు. మహిళలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని మహిళా సాధికారతే ధ్యేయంగా చిత్తశుద్ధితో పని చేసినప్పుడే మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగ గలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బిసి.సురేష్, వేణు, ప్రసాద్, మంజు, అంజలి, శైలజ, సుప్రజ, రమాదేవి, మౌనిక, శిరీష తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం చెరువు పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-కొత్తచెరువు

స్థానిక కొత్తచెరువమ్మ ఆలయం వద్ద బుక్కపట్నం చెరువును కలెక్టర్ వీరపాండియన్, ప్రభుత్వ ఛీఫ్‌విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 11న బుక్కపట్నం చెరువులో నిర్వహించే జలహారతి కార్యక్రమానికి హాజరు అవుతున్న నేపథ్యంలో వీరు చెరువును సందర్శించారు. చెరువు మరవను, కట్టను, ముఖ్యమంత్రి కాన్వాయి వచ్చే రహదారిని, బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వసంతకుమార్, ఇరిగేషన్ డిఇ సంతోష్‌కుమార్, జెఇ రాజు, సిఐ రవికుమార్, ఎస్ఐ రాజేష్, టిడిపి నాయకులు దాల్‌మిల్ సూరి, ఎస్. శ్రీనివాసులు, మాజీ సర్పంచి ఎ.హరినాథ్‌చౌదరి, సాగునీటి సంఘం శంకర్‌నారాయణ, మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ రఘుపతి, మాజీ జడ్పీటీసీ లక్ష్మీనారాయణ, ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ ఎ.వేణుగోపాల్, మండల కన్వీనర్ దామోదర్‌నాయుడు, పెద్దరాసు సుబ్రమణ్యం, కొండసాని సురేష్‌రెడ్డి, కిరణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



చెరువును పరిశీలిస్తున్న చీఫ్‌విప్, కలెక్టర్

20ఏళ్లలో ఎవరూ చేయని అభివృద్ధి చేశాం

జన్మభూమిలో ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ
11న ధర్మవరం చెరువులో జలహారతి
పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి -ధర్మవరం టౌన్

ధర్మవరం నియోజకవర్గంలో 20 ఏళ్లగా ఎవరూ చేయని అభివృద్ధిని ఈ నాలుగేళ్లలో చేసి చూపించామని ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తెలిపారు. 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో మంగళవారం పట్టణ పరిధిలోని గూడ్స్‌షెడ్ కాలనీలో ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే వాటిని పరిష్కరించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఎన్నో ఏళ్లుగా గూడ్స్‌షెడ్ కొట్టాలకు సమస్యగా ఉన్న రహదారులను మూడు వైపులా ఏర్పాటు చేశామన్నారు. ప్రధాన రహదారికి త్వరలో తారురోడ్డు వేయిస్తామన్నారు. కాలనీవాసులకు రెండేళ్ల క్రితమే ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని చెప్పారు. కాలనీలో దరఖాస్తు చేసుకున్న 200 మందికి త్వరలో అపార్ట్‌మెంట్లను నిర్మించి ఇస్తామన్నారు. ఈనెల 11వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధర్మవరంలో పర్యటిస్తారన్నారు. ఈసందర్భంగా నూతనంగా మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు ఆయన చేత పంపిణీ చేయిస్తామన్నారు. 2400 ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. 2019 సంవత్సరానికి సంబంధించి వ్యక్తిగత గృహాలు 2500 మంజూరయ్యాయని చెప్పారు. 2004-2009 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేనేత రుణమాఫీ చేస్తారని తప్పుడు వాగ్దానాలు ఇచ్చారన్నారు.

ప్రస్తుతం ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించేలా పాదయాత్ర చేస్తున్నారన్నారు. పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా చూస్తామన్నారు. ముందుగా మూడు వార్డులకు 24 గంటలు మంచి నీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రూ.48 కోట్లతో అండర్ డ్రెయినేజీ పనులను చేపడుతున్నామన్నారు. 11వ తేదీన ధర్మవరం చెరువులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గంగపూజ, జలహారతి కార్యక్రమం చేస్తారన్నారు. ఇందులో నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ రాళ్లపల్లి బావమ్మ, స్పెషల్ ఆఫీసర్ పీడీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో బాలానాయక్, తహశీల్దార్ మహబూబ్‌బాషా, మున్సిపల్ ఛైర్మన్ బీరేగోపాలక్రిష్ణ, వైస్‌ఛైర్మన్ గవ్వలబాబు, మున్సిపల్ కమిషనర్ గుర్రం రవి, మున్సిపల్ ఇఇ నాగమోహన్, మార్కెట్ యార్డు ఛైర్మన్ కమతం కాటమయ్య, ఐసిడిఎస్ సిడిపిఒ పద్మావతి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ యుగంధర్, టిడిపి పట్టణ అధ్యక్షులు చిప్పల మల్లికార్జున, టిడిపి కౌన్సిలర్లు చింతా గోవిందు, ఉడుముల రాము, శ్యాంరావు, రాళ్లపల్లి బాబు, రాళ్లపల్లి షరీఫ్, జన్మభూమి కమిటీ సభ్యులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ

ఘనంగా జ్యోతుల మహోత్సవం

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

మండల పరిధిలోని నామనాకుపల్లిలో పెద్దమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామున 2 గంటలకు జ్యోతుల మహోత్సవాన్ని చేపట్టారు. జ్యోతుల మహోత్సవానికి ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించారు. అలాగే ప్రతిపక్షనేత పెద్దారెడ్డి కూడా జాతరలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన విందు భోజనంలో పాల్గొన్నారు.

డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేస్తాం

జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గౌస్‌మొద్దీన్

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

పట్టణంలో త్వరలో డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గౌస్‌మొద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం రోటరీక్లబ్ పక్కన ఉన్న గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలకృష్ణ సహకారంతో జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల్లో కేవలం ఒక్క గ్రంథాలయాన్ని నిర్మిస్తే రెండు సంవత్సరాల్లో 8 గ్రంథాలయాన్ని నిర్మించామన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలో రూ.35లక్షలతో ఆడిటోరియంను నిర్మిస్తున్నామన్నారు. ఈ ఆడిటోరియంలో గ్రంథాలయ సంస్థ తరపున 800 మందికి ఒకేసారి వృత్తినైపుణ్యంలో శిక్షణ ఇచ్చి ఉద్యోగ యవకాశాలు కల్పిస్తామన్నారు. ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో పాఠకులకు చేరువవుతామన్నారు. ఇందులో బాగంగానే హిందూపురం లైబ్రరీకి రూ.లక్ష విలువచేసే పోటీ పరీక్షల పుస్తకాలను అందించామన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకలను సైతం ఎంజిఎం పాఠశాలకు బాలకృష్ణ చేతుల మీదుగా అందించినట్లు చెప్పారు. ఆయన వెంట కౌన్సిలర్లు రోషన్ అలీ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న గౌస్‌మొద్దీన్